జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాపాలన

NEWS IS RIGHT

Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*

https://prajapalana.com/epaper.php

ప్రజాపాలన
నిజాయితీ, నిబద్ధతతో జర్నలిస్టుగా పనిచేయాలనుకొంటున్నారా?
మీ ఏరియాలోని ప్రజల సమస్యలను మీ కలం ద్వారా ప్రభుత్వదృష్టికి తీసుకువెళ్లాలి అనుకుంటున్నారా ?ఇంకెందుకు ఆలస్యం మీ ఏరియాకు మీరే రిపోర్టర్... రండి ..ప్రజాపాలన దినపత్రిక మీకు అవకాశం కల్పిస్తుంది
వివరాలకు సంప్రదించండి 8886022523

సంపుటి 6 సంచిక 26 | హైదరాబాద్, నవంబరు 21 సోమవారం 2022 | 8 పేజీలు | వెల : 5.00

# కాంగ్రెస్‌లో కొత్తగా పంచాయితీ..

## ఇలా అయితే కష్టమే అంటున్న క్యాడర్.. కలిసి సాగేదెప్పుడు?



హైదరాబాద్: కాంగ్రెస్ అంటేనే కలహాలు. అందులోనూ తెలంగాణ కాంగ్రెస్ రూటే సపరేటు. ఏదైనా నిర్ణయం తీసుకున్నా లొల్లే.! తీసుకోకపోయినా లొల్లే..! మర్రిశశిధర్‌రెడ్డి సస్పెండ్ విషయంలోనూ ఇదే తరహా పంచాయితీ నడుస్తోంది..! అమిత్‌షాను కలిశారు. పార్టీమార్పుపై స్పష్టమైన సంకేతాలు ఇచ్చారు. అందుకే మర్రిపై వేటు వేసింది క్రమశిక్షణ కమిటీ..! 6 ఏళ్లపాటు పార్టీ నుంచి బహిష్కరించింది. ఇక్కడే మొదలైంది వివాదం. అసలు చిన్నారెడ్డి ఎవరిని అడిగి ఈ నిర్ణయం తీసుకున్నారని క్రమశిక్షణ కమిటీ మెంబర్లే నిలదీస్తున్నారు. అయితే క్రమశిక్షణ కమిటీ వివరణ మాత్రం మరోలా ఉంది.. మర్రి శశిధర్ రెడ్డిపై వేటు అనేది ఏకపక్షం కాదని.. అందరితో చర్చించాక.. సమష్టిగానే డెసిషన్ తీసుకున్నామని చెబుతోంది. అమిత్‌షాను కలిశాక..బిజెపిలోకి వెళ్తున్నట్లు సంకేతాలు ఇచ్చాక కాంగ్రెస్‌కు క్యాన్సర్ సోకిందంటూ ఘాటు విమర్శలు చేశాక.. ఇంకా షోకాజ్ నోటీసు ఎందుకన్నది క్రమశిక్షణ కమిటీ ప్రశ్న..!ఇక శనివారంపై జరిగిన జూమ్ మీటింగ్‌పై మరో రచ్చ.! కొన్ని కీలక అంశాలు చర్చించేందుకు టీపీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డి, కిసాన్ కాంగ్రెస్ జాతీయ ఉపాధ్యక్షులు కోదండరెడ్డి నేతృత్వంలో శనివారం సమావేశం నిర్వహించారు. మొత్తం 13 మంది అధికార ప్రతినిధులందరికీ ముందే సమాచారం ఇచ్చారు..! కానీ ఏకంగా 11 మంది గైర్హాజరయ్యారు! ఈ ఇష్యూని సీరియస్‌గా తీసుకుంది పిసిసి. మీటింగ్‌పై ముందే చెప్పినాఎందుకు రాలేదో చెప్పాలంటూ షోకాజు నోటీసులు జారీ చేసింది. సరైన సమధానం చెప్పకపోతే చర్యలు తప్పవని స్పష్టం చేసింది.మొత్తానికి తెలంగాణ కాంగ్రెస్‌లో కల్లోలం కంటిన్యూ అవుతోంది..వలసలు కూడా పెరిగిపోతున్నాయి..! మరి హైకమాండ్ ఫోకస్ పెడుతుందా? పక్కచూపులు చూస్తున్న నేతలకు ఎలాంటి భరోసా ఇస్తుందన్నది ఆసక్తికరం.

# వాయువేగంతో దూసుకెళ్లిన రేసింగ్ కార్లు..

## వరుస ప్రమాదాలతో నిరాశలో అభిమానులు..



హైదరాబాద్: స్ట్రీట్ సర్క్యూట్‌పై స్పోర్ట్స్ కార్లు రయ్..రయ్ మంటూ దూసుకెళ్లాయి. ఫార్ములా-4 రేసింగ్ క్వాలిఫైయింగ్ రౌండ్లలో రేసర్లు దూసుకెళ్లారు. 6 జట్ల మధ్య పోటాపోటీ నడిచింది. ట్రాక్‌పై హైస్పీడ్‌లో రేస్ కార్లను రయ్‌మనిపించారు 24 మంది రేసర్లు. ఐతే వరుస ప్రమాదాలతో ఇండియన్ రేసింగ్ లీగ్‌నిలిచిపోయింది. క్వాలిఫైయింగ్ రేసులో వరుస ప్రమాదాలతో రేస్ ఆలస్యంగా మొదలైంది. దీంతో ఫార్ములా-4లో మూడు రేసులు నిర్వహించారు. మయాభావంతో జూనియర్ ఛాంపియన్‌షిప్‌తోనే సరిపెట్టారు నిర్వాహకులు. చీకటి పడటంతో ఇండియన్ రేసింగ్ లీగ్‌ను నిలిపివేశారు. హైదరాబాద్ బ్లాక్‌బర్డ్స్, గోవా ఏసెస్, చెన్నై టర్బో రైడర్స్, బెంగళూరు స్పీడ్‌స్టర్స్ జట్లతోపాటు.. స్పీడ్‌మాన్స్ ఢిల్లీ, గాడ్ స్పీడ్ కోచి జట్లు హెూరాహెూరీగా తలపడ్డాయి. ఐతే ఫార్ములా-4లో దుమ్మురేపాడు తెలుగు కుర్రాడు. మొదటి, మూడవ రేస్‌లో..నెల్లూరుకు చెందిన విశ్వాస్ విజయరాజ్ విజేతగా నిలిచాడు. ఇక 17 ఏళ్ల వయసులోనే ఫార్ములా -4 లో పాల్గొని అత్యంత చిన్న వయసులో రేస్ చేసిన యువకుడిగా నిలిచాడు తెలుగు కుర్రాడు ధృవ్. ఇక ఉత్సాహంగా సాగిన కార్ రేస్‌లో చిన్న చిన్న అపశృతులు చోటు చేసుకున్నాయి. వరుస ప్రమాదాలతో ఆలస్యంగా సాగింది ఫార్ములా-4 రేస్. ఓ కార్ సైడ్ డివైడర్‌ను ఢీకొట్టింది. ఐతే రైడర్‌కు ఎలాంటి ప్రమాదం జరగలేదు. వెంటనే అతన్ని బయటకు తీసి..క్రేన్ల సాయంతో కారును గ్యారేజ్‌కు తరలించారు. ఎన్టీఆర్ మార్గ్‌లో రేసింగ్ లీగ్‌లో మరో ప్రమాదం జరిగింది. క్వాలిఫైయింగ్ రేస్‌లో గోవా ఏసెస్ రేసింగ్ కారు..మరో కారును ఢీకొట్టడంతో చెన్నై టర్బో రైడర్స్ మహిళా రేసరర్‌కు స్వల్పగాయాలయ్యాయి. ఆమెను ఆస్పత్రికి తరలించగా..లెగ్ ఫ్రాక్చర్ అయినట్టు తెలుస్తోంది.ఇక నిన్న మరో ప్రమాదం అందరినీ ఉలిక్కిపడేలా చేసింది. ట్రాక్‌పై ఓ కార్ వెళ్తున్న టైమ్‌లో చెట్టుకొమ్మ విరిగిపడింది. ప్రసాద్ ఐమాక్స్ ఎదుట జరిగిన ఈ ఘటనతో కార్ రేసర్ ఒక్కసారిగా నియంత్రణ కోల్పోయాడు. క్షణాల్లో అప్రమత్తమై కంట్రోల్ చేసి కొద్దిదూరంలో కార్ నిలిపేశారు. నిన్న ట్రయల్ రన్ సమయంలో ఈ ఘటన జరిగింది. ఐతే రేస్‌లో ఇలాంటి చిన్నచిన్న ప్రమాదాలు జరగడం సహజమంటున్నారు నిర్వాహకులు. 2023 ఫిబ్రవరి 11న జరగనున్న ఫార్ములా ఈ-కార్ రేస్ ప్రిపరేషన్‌లో భాగంగా ఈ కార్ రేసింగ్ నిర్వహించారు. ఈ రేసింగ్‌లో 12 కార్లు, 6 టీమ్‌లు 24 మంది రేసర్లు పాల్గొన్నారు. కొత్త ట్రాక్, స్వల్ప ప్రమాదాలతో రేస్‌లు ఎక్కువ సమయం తీసుకున్నాయి. మరోవైపు ట్రాక్‌కు రెండ్రోజులు మాత్రమే అనుమతివ్వడం..అది ఇవాల్టితో ముగియడంతో ఇండియన్ రేసింగ్ లీగ్‌ను నిలిపివేశారు నిర్వాహకులు. ఐతే అసలు సిసలైన పందెం నిలిచిపోవడంతో నిరాశతో వెనుదిరిగారు అభిమానులు.



## వాగులో ఈతకెళ్లి ఇద్దరు మృతి..

రంగారెడ్డి: వాగులో ఈతకొట్టేందుకు వెళ్లి ఇద్దరు మృతిచెందిన విషాద ఘటన తెలంగాణ రాష్ట్రంలోని రంగారెడ్డి జిల్లాలో చోటుచేసుకుంది. జిల్లాలోని శంషాబాద్ మండలం నానాజీపూర్ లో ఈ విషాద ఘటన జరిగింది. వాగులో ఈతకొట్టేందుకు వెళ్లగా.. ఇద్దరూ నీటిలో మునిగి చనిపోయారు. మృతులు నానాజీపూర్ కు చెందిన నాగరాజు, రాజు గా గుర్తించారు.

# తెలంగాణ ప్రజలు మార్పు కోరుకుంటున్నారు :కిషన్ రెడ్డి



హైదరాబాద్: తెలంగాణ అభివృద్ధి బీజేపీతోనే సాధ్యమని ప్రజలు భావిస్తున్నారని, పాలనలో ప్రజలు మార్పు కోరుకుంటున్నారని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అన్నారు. దుబ్బాక, హుజురాబాద్ బైపోల్స్‌లో బీజేపీ ఘన విజయం సాధించిందని, జీహెచ్ఎంసీ ఎలక్షన్స్‌లోనూ చెప్పుకోదగ్గ సీట్లు సాధించామన్నారు. మునుగోడులో కూడా టఫ్ ఫైట్ ఇచ్చామని ప్రజలు మార్పు కోరుకుంటున్నారు అనేందుకు ఇదే సంకేతం అన్నారు. గ్రౌండ్ లెవల్‌లో బీజేపీని బలోపేతం చేసే దశగా అడుగులు వేస్తున్నామన్నారు. కార్యకర్తలతో సమావేశాలు ఏర్పాటు చేసి రాష్ట్రంలో జరుగుతున్న రాజకీయ పరిణామాలను వారికి వివరిస్తామన్నారు. సీనియర్ నాయకులతో చర్చించి ఇంది స్థాయి పార్టీ నేతలకు ఎలా పనిచేయాలో అవగాహన కల్పించేందుకు కృషి చేయాలని కోరుతున్నామన్నారు. తెలంగాణలో బీజేపీకి మంచి ఆదరణ ఉందని, వచ్చే ఎన్నికల్లో అధికారం సాధించే దిశగా ఇప్పటి నుంచే కసరత్తులు మొదలు పెట్టాలని పార్టీ సీనియర్ నాయకులు సూచించడం జరిగిందన్నారు.

# 26న పీఎస్ఎల్‌వీ సీ-54 ప్రయోగానికి ఇస్రో సిద్ధం



నెల్లూరు: ఈనెల 26న పీఎస్ఎల్‌వీ సీ-54 ప్రయోగం చేపట్టేందుకు భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ సిద్ధమైంది. ఏపీలోని నెల్లూరు జిల్లా శ్రీహరికోటలోని స్పేస్‌సెంటర్ రాకెట్‌ను నింగిలోకి పంపనున్నది. ఓషన్‌శాట్-3 సహా ఎనిమిది నానో ఉపగ్రహాలను సీ-54 రాకెట్ కక్షలో ప్రవేశపెట్టనున్నది. శనివారం ఉదయం 11.56 గంటలకు ప్రయోగం చేపట్టనున్నట్లు ఇస్రో వర్గాలు తెలిపాయి. ఓషన్‌శాట్-3తో పాటు భూటాన్ శాట్, ఆనంద్, ధ్రువ స్పేస్ నుంచి రెండు థైబోల్ట్ శాటిలైట్లను, నాలుగు ఆస్ట్రోకాస్ట్ శాటిలైట్లను ఇస్రో నింగిలోకి పంపనున్నది. ఓషన్‌శాట్ భూ పరిశీలన ఉపగ్రహం కాగా.. ఇప్పటికే ఓషన్‌శాట్ సిరీస్‌లో ఓషన్‌శాట్-1, ఓషన్‌శాట్-2 ఉపగ్రహాలను ఇస్రో నింగిలోకి పంపింది. ప్రస్తుతం ఈ సిరీస్‌లో మూడో ఉపగ్రహాన్ని ప్రయోగించనున్నారు.



## డిసెంబర్ 4న పాలమూరు కలెక్టరేట్‌ను ప్రారంభించనున్న కేసీఆర్

మహబూబ్ నగర్ : పాలమూరు జిల్లా కేంద్రంలో నూతనంగా నిర్మించిన కలెక్టరేట్ ప్రారంభోత్సవానికి ముహూర్తం ఖరారైంది. డిసెంబర్ 4వ తేదీన నూతన కలెక్టరేట్‌ను ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రారంభించనున్నట్లు రాష్ట్ర మంత్రి శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. కేసీఆర్ పర్యటన (మిగతా 2లో..)

# త్వరలోనే టీచర్ల రిక్రూట్‌మెంట్ :హరీశ్‌రావు




హైదరాబాద్ : రాష్ట్రంలో విద్యారంగాన్ని పట్టించుకోవడం లేదని కొందరు కుహానా మేధావులు అబద్ధపు ప్రచారాలు చేస్తున్నారని, వాటిని తిప్పికొట్టాలని మంత్రి హరీశ్‌రావు పిలుపునిచ్చారు. సిద్ధిపేట జిల్లా గజ్వేల్ మహంతి ఆడిటోరియంలో పీఆర్‌టీయూఎస్ రాష్ట్ర కౌన్సిల్ సమావేశం జరిగింది. ఎమ్మెల్సీ కూర రఘోత్తమరరెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశానికి.. హరీశ్‌రావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయులను కలవడం సంతోషంగా ఉందన్నారు. ఉపాధ్యాయుల రిక్రూట్‌మెంట్‌పై ముఖ్యమంత్రి కేసీఆర్ సానుకూలంగా ఉన్నారని తెలిపారు. త్వరలో రిక్రూట్‌మెంట్ భర్తీ పూర్తి చేస్తామని, ఉద్యోగుల విషయంలో ఫ్రెండ్లీ గవర్నమెంట్.. టీఆర్ఎస్ ప్రభుత్వమన్నారు. ఉపాధ్యాయులకు ఎలాంటి సమస్య వచ్చినాయి ఇప్పటి వరకు టీఆర్ఎస్ ప్రభుత్వమే పరిష్కరించిందన్నారు. త్వరలో ఎంప్లాయిస్ హెల్త్ కార్డు విషయంలో నిర్ణయం తీసుకోబోతున్నామన్నారు.

దేశానికే ఆదర్శంగా తెలంగాణ

సమాజాన్ని దారిలో నడిపించేది మేధావులేనన్నారు. సమాజంలో అబద్ధాలను వ్యాప్తిచేసే వారి సంఖ్య పెరిగిపోతుందని, ఇలాంటి వారికి నిజాలు తెలువాలన్నా.. పాలకుల్లో తేడాలు తెలువాలంటే సమాజంలో చర్చ జరగాలన్నారు. తెలంగాణలో జరుగుతున్న అభివృద్ధిని ఇతర రాష్ట్రాలతో పోల్చుకుంటే నిజాలు మన కళ్లముందే ఉంటాయన్నారు. ప్రతి రంగంలో అభివృద్ధి దేశానికే ఆదర్శంగా తెలంగాణ నిలిచిందని గుర్తు చేశారు. మంచిని చెడును విశ్లేషించిన నాయకత్వం కలిగిన ఉపాధ్యాయులు సమాజానికి నిజాన్ని రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధిని తెలియజేయాలన్నారు.

(మిగతా 2లో..)

మాస్టర్ కీ TV
అసెంబ్లీ నియోజకవర్గాల
తెలంగాణ కంటెంట్ ఓనర్స్

భారతదేశంలో ఫోర్త్ ఎస్టేట్ గా పిలవబడే మీడియా ,కొన్ని వర్గాలు, కొన్ని పార్టీల చేతిలో కీలుబొమ్మగా ఉన్న విషయం విధితమే. దీని వలన , మూడవ ఎస్టేట్స్ అయినటువంటి పార్లమెంట్, ఎగ్జిక్యూటివ్, జ్యూడిషరీ వ్యవస్థలోని తప్పిదాలు ప్రపంచానికి తెలియపరచలేకపోతుంది. మరీ ముఖ్యంగా ఈ దేశం బాగుండాలని కోరుకునే అభ్యుదయవాదులు బీసీలు, ఎస్సీలు, ఎస్టీలు, క్రిస్టియన్, ముస్లిం, మైనార్టీలు వారి సమస్యలు ప్రభుత్వాలకు తెలియకపోవడం వలన దేశాభివృద్ధిలో బహుజనులు పాలు పంచుకోలేక పోతున్నారు.

అదేవిధంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారు చెప్పిన విధంగా
"పక్షికి రెక్కలు లేకపోతే ఎగురలేదు, బహుజనులకు మీడియా లేకుంటే అభివృద్ధి లేదు
అని చెప్పిన దాన్ని స్ఫూర్తిగా తీసుకుని స్నేహ గ్రూప్ ఆచరిస్తుంది.

స్నేహ గ్రూప్ ఆధ్వర్యంలో మాస్టర్ కి టీవీ ఛానల్ (అంబేద్కర్ టీవీ ఛానల్) ను ,అంబేద్కర్ స్థాపించిన మూక్ నాయక్ పత్రిక 100 సంవత్సరములు ,స్నేహ క్లబ్ 20 సంవత్సరములు సందర్భంగా కేబుల్ ఛానల్ గా ప్రారంభించడం జరిగింది.

బహుజనులు వంద కోట్ల పెట్టుబడి పెట్టి ఛానల్ పెట్టలేరు. కాబట్టి ఆంధ్రప్రదేశ్, తెలంగాణ లోని 294 అసెంబ్లీ నియోజకవర్గాలలో 294 వ్యక్తులను గాని / సమూహాలను గాని చానల్ ఓనరుగా నియమిస్తూ వారి పెట్టుబడికి నష్టం లేకుండా ,ఆయా నియోజకవర్గాలలో నిజమైన ఓనరుగా హక్కులను ఇస్తున్నాము .

ఈ దిగువ తెలిపిన వ్యక్తులకు /సమూహాలకు నియోజకవర్గ ఓనర్లుగా గా నియమించి హక్కును ఇవ్వడం జరిగింది.

| S.No. | Name of the Content Owner | Contact No. | Name of the Constituency |
|---|---|---|---|
| 1 | N.KOTESHWARA RAO | 9440053858 | MALKAJGIRI ASSEMBLY CONSTITUENCY |
| 2 | G.KENNY BOB | 9490804553 | GOSHAMAHAL ASSEMBLY CONSTITUENCY |
| 3 | B PRABHAKAR | 9347970131 | CHEVELLA ASSEMBLY CONSTITUENCY |
| 4 | AREPALLY RAJENDER | 9440918371 | MANUKONDA ASSEMBLY CONSTITUENCY |
| 5 | N.SATYANARAYANA | 9440956600 | MEDCHAL ASSEMBLY CONSTITUENCY |
| 6 | M.PADMA SARMA | 9440000229 | UPPAL ASSEMBLY CONSTITUENCY |
| 7 | PROF.R.SHYAM SUNDER | 9949979835 | NALAGONDA ASSEMBLY CONSTITUENCY |
| 8 | G.RAMESH | 8332974330 | KOTHAGUDAM ASSEMBLY CONSTITUENCY |
| 9 | KUSUMA BHOGARAJU | 9347350692 | SERLINGAMPALLI ASSEMBLY CONSTITUENCY |
| 10 | G.KENNY BOB | 9490804553 | KARAWAAN ASSEMBLY CONSTITUENCY |

## రెండు ద్విచక్ర వాహనాలు ఢీ తీవ్రగాయాలు



శంకరపట్నం నవంబర్ 20 ప్రజాపాలన ప్రతినిధి: శంకరపట్నం మండలం మొలంగూర్ పరిధిలోని శ్రీ వేద సీడ్స్ వద్ద ఎదురెదురుగా వస్తున్న రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొన్నాయి. ఈ ఘటనలో కరీంనగర్ కి చెందిన గుంటి రాజేందర్, భాషంపల్లికి చెందిన జిల్ల రమేష్ గా గుర్తించారు. రాజేందర్ కి తీవ్ర గాయాలయ్యాయి. స్థానికుల సమాచారం మేరకు వెంటనే అక్కడికి చేరుకొని క్షతగాత్రులను 108 వాహనంలో హుజురాబాద్ ఏరియా ఆసుపత్రికి తరలించినట్లు 108 పైలెట్ ఖలీల్, ఈఎంటి సతీష్ రెడ్డి తెలిపారు.

## డిసెంబర్ 4న పాలమూరు కలెక్టరేట్‌ను ప్రారంభించనున్న కేసీఆర్

(మొదటి పేజీ తరువాయి)

సందర్భంగా ఎంవీఎస్ డిగ్రీ కాలేజీలో సభను నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. సభా ఏర్పాట్లపై పార్టీ శ్రేణులు, అధికారులతో చర్చించారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీనివాస్ గౌడ్ మీడియాతో మాట్లాడుతూ.. రాష్ట్రం రాకముందు ఇదే గ్రౌండ్‌లో స్వరాష్ట్రం కోసం కేసీఆర్ సమావేశం జరిగిందని, ఇప్పుడు మళ్లీ ఇక్కడే రాష్ట్రం ఏర్పడ్డాక భారీ బహిరంగ సభ నిర్వహించుకుంటున్నామన్నారు. దేశంలో ఎక్కడ లేని విధంగా అన్ని జిల్లా స్థాయి ప్రభుత్వ కార్యాలయాలు ఒకే చోట కొలువై ప్రజలకు సేవలు అందించే విధంగా తీర్చిదిద్దిన ఘనత దేశంలో ఒక్క మన రాష్ట్రంలో మాత్రమే సాధ్యమైందని తెలిపారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ఎంతో ముందు చూపుతో అన్ని జిల్లా కేంద్రాల్లో సమీకృత కలెక్టరేట్ భవనాల నిర్మాణాలు చేపట్టారని అన్నారు. కలెక్టరేట్ కోసం హైవే పక్కనే స్థలం లభించడం అదృష్టమని, ప్రజలందరికీ అందుబాటులో అధికారులు ఉండనున్నారని తెలిపారు.

పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన..

కొత్త కలెక్టరేట్ ప్రారంభోత్సవంతో పాటు పాత కలెక్టరేట్ స్థానంలో నిర్మించనున్న సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ నిర్మాణానికి సీఎం కేసీఆర్ శంకుస్థాపన చేస్తారని మంత్రి తెలిపారు. ఒక్క ఏడాదిలో పనులు పూర్తి చేసి, ప్రజలకు అందుబాటులోకి తెస్తామన్నారు. బస్టాండ్ సమీపంలో నిర్మించిన పార్టీ కార్యాలయాన్ని కూడ ముఖ్యమంత్రి ప్రారంభిస్తారు. మినీ ట్యాంక్ బండ్ వద్ద చేపట్టే వివిధ అభివృద్ధి పనులకు కూడా శంకుస్థాపన కార్యక్రమం ఉంటుందన్నారు. డిసెంబర్ నెలలోనే నర్సింగ్ కళాశాల ప్రారంభం అవుతుందని ఈ సందర్భంగా మంత్రి శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. మంత్రి వెంట కలెక్టర్ వెంకట్రావు అడిషనల్ కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్, జిల్లా అధికారులు ఉన్నారు.

## త్వరలోనే టీచర్ల రిక్రూట్‌మెంట్ :హరీశ్‌రావు

(మొదటి పేజీ తరువాయి)

వైద్య ఆరోగ్యశాఖలో అనేక వైద్య విద్య కోర్సులు ఉంటాయని, డాక్టర్లు నర్సులు బీఫార్మసీ, ఎం ఫార్మసీ, దంత వైద్య కోర్సులు ఇలా అనేకమైన కోర్సుల్లో విద్య అందించేలా ముందుకెళ్తున్నామన్నారు. రాష్ట్రం వచ్చిన నాడు ఎంబీబీఎస్ సీట్లు 850 మాత్రమే ఉండేవని, ప్రస్తుతం 2950కి పెరిగాయన్నారు. సీఎం కేసీఆర్ ముందుచూపుతోనే ఇది సాధ్యమైందన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఉస్మానియా గాంధీ కాకుండా.. 3 మెడికల్ కాలేజీలు మాత్రమే ఉండేవని గుర్తు చేశారు.

జిల్లాకో మెడికల్ కాలేజీ లక్ష్యంగా ముందుకు..

ప్రస్తుతం జిల్లాకో మెడికల్ కాలేజీ లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు వెళ్తుందన్నారు. ఇప్పటి వరకు 12 మెడికల్ కాలేజీలను ప్రారంభించామన్నారు. దేశంలో ఎక్కడలేని విధంగా ఈ ఒక్క సంవత్సరంలోనే ఎనిమిది మెడికల్ కాలేజీలను ప్రారంభించినట్లు చెప్పారు. వచ్చే సంవత్సరం మరో 9 మెడికల్ కాలేజీలు ప్రారంభించబోతున్నట్లు చెప్పారు. రాష్ట్ర ఏర్పాటు సమయంలో 295 రెసిడెన్షియల్ స్కూల్స్ ఉండగా.. ఇప్పుడు 920కి పెరిగాయని, 4.46లక్షల మంది పిల్లలకు బోధన బోధన అందిస్తున్నట్లు చెప్పారు. రాష్ట్ర బడ్జెట్లో పది శాతం కేవలం విద్యపై ఖర్చు చేస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ అని చెప్పారు. ' మన ఊరు %--% మన బడి' ద్వారా అన్ని పాఠశాలలను బలోపేతం చేస్తున్నట్లు తెలిపారు. జీఎస్‌డీపీ 2014లో రూ. 1,24,000 ఉండగా.. ఈ సంవత్సరం రూ. 2,75,000 పెరిగిందన్నారు. దేశ జీడీపీ ఇప్పటికీ తెలంగాణ కంటే తక్కువనేన్నారు. కార్యక్రమంలో జడ్పీ చైర్‌పర్సన్ రోజా రాధాకృష్ణ శర్మ, ఎమ్మెల్సీ యాదవ రెడ్డి, ఫారెస్ట్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ ప్రతాపరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఐలమ్మ జీవితం స్ఫూర్తిదాయకం



మధిర నవంబర్ 20 (ప్రజా పాలన ప్రతినిధి) ఉద్యమ కెరటం చాకలి ఐలమ్మ జీవితం నేటి సమాజానికి స్ఫూర్తి దాయకమని జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజు తెలిపారు. మధిర పట్టణంలోని నందిగామ క్రాస్ రోడ్ లో నూతనంగా ఏర్పాటు చేసిన వీరనారి చాకలి ఐలమ్మ విగ్రహాన్ని ఆదివారం ఆయన ఆవిష్కరించారు. అనంతరం జరిగిన సభలో జడ్పీ చైర్మన్ మాట్లాడుతూ 2022 నుంచి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఐలమ్మ జయంతిని అధికారికంగా నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ వాసిరెడ్డి రామనాథం మాట్లాడుతూ భూమికోసం, భుక్తి కోసం, నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా పోరాడిన వీర వనిత ఐలమ్మ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మధిర మున్సిపల్ చైర్ పర్సన్ మొండితోక లతా జయాకర్, ప్రజాప్రతినిధులు, వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

# ఈనెల 23న చలో రామోజీ ఫిల్మ్ సిటీ

**రామోజీ ఫిలిం సిటీలో పట్టాలిచ్చిన పేదలకు ఇంటి స్థలాలు కేటాయించాలి**

**23న ఉదయం రాయపోల్ నుంచి రామోజీ ఫిలిం సిటీ వరకు భారీ ర్యాలీ**

**సీపీయం పోరాటంతో 2007లో 670 మందికి ఇంటి స్థలాలు కేటాయింపు**

**సీపీయం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జాన్ వెస్లీ**






ఇబ్రహీంపట్నం నవంబర్ తేదీ 20 ప్రజాపాలన ప్రతినిధి:భారత కమ్యూనిస్టు పార్టీ(మార్క్సిస్టు) సిపిఎం ఆధ్వర్యంలో 2007లో రామోజీ ఫిలింసిటీలో భూపోరాటం చేసిన ఫలితంగా నాగన్ పల్లి గ్రామంలోని సర్వే నెంబర్ 189 మరియు 203లలో దాదాపు 670 మందికి పేదలకు ఇంటిస్థలం సర్టిఫికెట్లు ఇచ్చారు. సర్టిఫికెట్లు వచ్చిన లబ్దిదారులు, ఇంటి స్థలం లేని పేదలతో రాయపోల్ శ్రీలక్ష్మి ఫంక్షన్ హాల్ లో సమావేశం నిర్వహించటం జరిగింది. ఈ సందర్భంగా లిసిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జాన్ వెస్లీ గారులి మాట్లాడుతూ... 2007లో సిపిఎం పార్టీ నాయకత్వంలో పోరాడి దాదాపు 670 మందికి ఇంటిస్థలం సాధించామని, ఈ పోరాటంలో దాదావు వది సంవత్సరాలు కేసులు కోర్టుల చుట్టూ తిరిగామని, ఇంటి స్థలం సర్టిఫికెట్ తో పాటు ఈ భూమిలో ఇందిరమ్మ ఇల్లు నిర్మించుకోవ డానికి ప్రభుత్వం అనుమతి కూడా ఇచ్చిందని గుర్తు చేశారు, కానీ పేదలను ఈ స్థలం పైకి రానివ్వ కుండా రామోజీరావు అడ్డుకుం టున్నారు, 60 గజాల చొప్పున ఇంటి స్థలం కేటాయించి హద్దులు పెట్టిన గుర్తులను కూడా చెరిపేస్తు న్నారు, పేదలకు ఇచ్చిన ఇండ్ల స్థలాల్లోనే సినిమా షూటింగ్లకు సెట్టింగ్లను ఏర్పాటు చేస్తూ స్థలాన్ని మొత్తం ఆక్రమిస్తున్నారు. ఇటువంటి అక్రమాలను ప్రభుత్వం దృష్టికి స్థానిక ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లిన పట్టించుకోవడం లేదు. ప్రభుత్వం, స్థానిక ఎమ్మెల్యే, అధికారులు రామోజీరావుకు ఊడిగం చేస్తున్నారని విమర్శించారు, ప్రజలను ఈ భూముల్లోకి రాకుండా గేట్లను ఏర్పాటు చేసి అడ్డుకుంటున్నారు, వెంటనే పట్టాలిచ్చిన పేదలందరికీ స్థలాలు చూయించి ఇల్లు నిర్మించుకోవడానికి 5 లక్షల రూపాయల సహాయం అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం. ప్రభుత్వం, కలెక్టర్ వెంటనే జోక్యం చేసుకొని పేదల ఇండ్ల స్థలాలు కోసం కేటాయించిన భూమిలో రామోజీరావు నిర్మిస్తున్న అక్రమ నిర్మాణాలను నిలిపివేయాలని డిమాండ్ చేస్తున్నాం, చుట్టుపక్కల గ్రామాల ప్రజలను కదిలించి ఇళ్ల స్థలాలలో ఇంటి నిర్మాణ కార్యక్రమాన్ని మేమే దగ్గరుండి చేపడతామని హెచ్చరించారు. అందులో భాగంగానే ఈనెల 23న బుధవారం ఉదయం 9:00గంటలకు రాయపోల్ గ్రామం నుంచి రామోజీ ఫిలిం సిటీ వరకు ర్యాలీగా వెళ్తామని చెప్పారు. సిపిఎం జిల్లా కార్యదర్శి కాడిగళ్ల భాస్కర్ మాట్లాడుతూ. అది పేదలకు చెందిన భూమి ప్రభుత్వమే దగ్గరుండి పేదలకు ఇంటి స్థలాలు కోసం కేటాయించింది. ఇంటి స్థలంతో పాటు ఇందిరమ్మ ఇంటిని కూడా మంజూరు చేసింది. రామోజీరావు ప్రభుత్వంలో తమ పలుకుబడిని ఉపయోగించి పేదల భూములను ఆక్రమిస్తున్నారు ఇది సరైనది కాదు. అది ముమ్మాటికీ పేదలకు దక్కాల్సిన భూమి. కాబట్టి ఇంటి స్థలాల కోసం జరిగే ర్యాలీలో ప్రజలు పెద్దయెత్తున పాల్గోనలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు బి సామెల్, మండల కార్యదర్శి సిహెచ్ జంగయ్య, మండల కార్యవర్గ సభ్యులు పి.జగన్, బుగ్గ రాములు, లింగస్వామి, మండల కమిటీ సభ్యులు ఏ.వెంకటేష్ సిహెచ్ నరసింహ, ఎం.ఆనంద్, కాకి రమేష్ రైతు సంఘం నాయకులు సిహెచ్.ముసలయ్య, ఎం.రామకృష్ణారెడ్డి, యాదగిరి సీపీయతదితరులు పాల్గొన్నారు,

## పాదయాత్రతో పరమేశ్వరుని ఋణం తీర్చుకున్న ప్రశాంత్ రెడ్డి



ఇబ్రహీంపట్నం నవంబర్ తేదీ 20ప్రజాపాలన ప్రతినిధి:మఇబ్రహీంపట్నం పెద్ద చెరువు నిండి అన్నదాతల మరియు ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి కోరిక నెరవేరినందున మొక్కులో భాగంగా ఇబ్రహీంపట్నం కట్ట మైసమ్మ తల్లి పూజలు నిర్వహించి. ఆలయం నుండి బుగ్గ జాతర వరకు పాదయాత్ర 21 కిలోమీటర్ పూర్తి చేసి ఆ బుగ్గ రామలింగేశ్వరుడిని తమ కుటుంబసభ్యులతో కలిసి దర్శించుకుని, ప్రత్యేక పూజలు నిర్వహించిన తెలంగాణ రాష్ట్ర సమితి రాష్ట్ర నాయకులు మంచిరెడ్డి ప్రశాంత్ కుమార్ రెడ్డి. మాట్లాడుతూ, నియోజవర్గంలో శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయాన్ని దర్శించుకుని ఈరోజు వందల సంఖ్యలో వేల సంఖ్యలో భక్తులను చూసి ఎంతో ఆనందం వ్యక్తం చేశారు, దేవుడు ఆశీస్సులు ప్రతి ఒక్కరికి ఎల్లవేళలా అందివాలని ఆ భగవంతున్ని కోరుతున్నానని ఆయన తెలిపారు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేసినందుకు వారందరికీ ప్రత్యేక అభినందనలు తెలియజేశారు, పాదయాత్రలో భారీ నుండి అతి భారీగా పాల్గొన్న నియోజకవర్గ నాయకులు, పార్టీ శ్రేణులు, బంటీ యూత్ ఫోర్స్ సభ్యులు. ఫౌండేషన్ కార్యదర్శి జెర్కోని రాజు, ఇబ్రహీంపట్నం మండల అధ్యక్ష కార్యదర్శులు చిలక బుగ్గ రాములు భాస్కర్ రెడ్డి కౌన్సిలర్స్ సర్పంచులు ఎంపీటీసీలు టిఆర్ఎస్ కార్యకర్తలు ఇబ్రహీంపట్నం మున్సిపల్ కౌన్సిలర్ నల్ల బోల్ మమతా శ్రీనివాస్ రెడ్డి, మంచాల మండలం అధ్యక్ష కార్యదర్శులు అధ్యక్ష కార్యదర్శులు చీరాల రమేష్, చంద్రయ్య, బద్రీనాథ్ గుప్తా, యాచారం మండలం అధ్యక్ష కార్యదర్శులు కర్నాటి రమేష్ గౌడ్, పచ్చ భాష, ఆదిభట్ల మున్సిపల్ వైస్ చైర్మన్ కోరికలమ్మ జంగయ్య యువ నాయకులు మంకాల దాసు, రాజు భాయ్,పాల్గొన్నారు,

## ఘనంగా లంబాడ సేవాసమితి బహిరంగసభ..

**హాజరైన ప్రముఖ గిరిజన నేతలు..**



వైరా, నవంబర్ 20 (ప్రజాపాలన న్యూస్): కోదాడలో తెలంగాణ లంబాడ సేవాసమితి భారీ బహిరంగ సభ ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి లంబాడా సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షులు భూక్య సంజీవ నాయక్, రాష్ట్ర అధ్యక్షులు బాదావత్ సైదులు నాయక్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గిరిజనులు అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించాలని పిలుపునిచ్చారు. ప్రస్తుతం ఉన్న ఆధునిక టెక్నాలజీకి అనుకూలంగా గిరిజనులు రాజకీయంగా, ఆర్థికంగా ఉన్న వనరులను ఉపయోగించుకోవాలన్నారు. తమ సమస్యలు పరిష్కారం కోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలపై పోరాటాలు కూడా చేయాలన్నారు. ఈ కార్యక్రమానికి హాజరైన ప్రతి ఒక్కరికి వారు పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మహిళా సంఘం రాష్ట్ర అధ్యక్షులు బాణోతు పద్మ భాయ్, నాయకులు మాతృ నాయక్, జర్పుల ప్రసాదు, గిరిజనులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## వైద్య రంగానికి రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట...

**తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ పినపాక ఎమ్మెల్యే శ్రీ రేగా కాంతారావు**





బూర్గంపాడు (ప్రజా పాలన.):ఈరోజు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండలంలోని ప్రభుత్వ ఆసుపత్రిని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ %ఁ% పినపాక శాసనసభ్యులు %ఁ% భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు శ్రీ రేగా కాంతారావు ఆదివారం నాడు ఆసుపత్రిని అభివృద్ధి చేయడం కోసం, తోపాటు ఇతర మౌలిక సదుపాయాలు ఏర్పాటు కోసం సందర్శించడం జరిగిందిఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా ఆరోగ్యానికి తెలంగాణ ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని అన్నారు, అందులో భాగంగానే ప్రభుత్వ ఆస్పత్రులలో కార్పొరేట్ స్థాయి వైద్యం అందించాలన్న సంకల్పంతో అన్ని ప్రభుత్వ ఆసుపత్రులకు పెద్ద ఎత్తున నిధులు వెచ్చించి ఆధునికరించడం చేస్తున్నట్లు ఆయన తెలిపారు, బూర్గంపాడు మండల ప్రభుత్వ ఆస్పత్రిని మరింత అభివృద్ధి చేసేందుకు సుమారు రెండు కోట్ల రూపాయల నిధులతో నూతన భవనాన్ని మంజూరు చేపించి నిర్మిస్తామన్నారు, డాక్టర్ అందుబాటులో ఉన్నారు కాబట్టి ఆపరేషన్ థియేటర్ తో పాటు ఇతర సామాగ్రి కొరకు 50 లక్షల నిధులు కేటాయించడం జరుగుతుంది, త్వరలోనే అందుబాటులోకి వస్తాదన్నారు, 70 లక్షల రూపాయలు నిధులను ప్రహరీ గోడ నిర్మాణం కోసం కేటాయించడం జరిగింది అన్నారు, పేద మధ్య తరగతి ప్రజల కోసం నాణ్యమైన వైద్య సేవలను అందించడం కోసం ప్రభుత్వం ప్రత్యేక కృషి చేస్తుంది అన్నారు, పినపాక నియోజకవర్గం ప్రజలకు ప్రభుత్వ వైద్యం తీసుకురావడంతో పాటు రాబోయే రోజులలో రాష్ట్రవ్యాప్తంగా అన్ని ఆసుపత్రులు నిర్మాణం జరుపుకునేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది అన్నారు, దేశవ్యాప్తంగా కేంద్ర ప్రభుత్వ 157 కాలేజీలు ఇచ్చింది కానీ తెలంగాణకు మొండి చేయి చూపిందని అన్నారు, ఇక్కడ బిజెపి నేతలు మాటలు కోటలు దాటుతున్నాయని మరి ఎందుకు తెలంగాణ రాష్ట్రానికి మెడికల్ కాలేజీలు మంజూరు చేయలేకపోతున్నారని ప్రశ్నించారు, కేంద్రంలోని బిజెపి మొండి చేయి చూపిన సీఎం కేసీఆర్ గారు తెలంగాణలో సొంతగా మెడికల్ కాలేజీలు ఏర్పాటు చేసుకున్నామన్నారు. ఈ కార్యక్రమంలో బూర్గంపాడు జడ్పిటిసి కామిరెడ్డి శ్రీలత , ప్రెసిడెంట్ సిరిపురపు స్వప్న, పిఎసిఎస్ చైర్మన్ బిక్కసాని శ్రీనివాసరావు, గోనెల నాని,, మండల అధ్యక్షుడు గోపిరెడ్డి రమణారెడ్డి కొనకంచి శ్రీను, మండలం బిఆర్ఎస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, పార్టీ ముఖ్య నాయకులు, యువజన విభాగం నాయకులు, పలు శాఖల ప్రభుత్వ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలలో సంతోష్ కుమార్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలి




ఇబ్రహీంపట్నం నవంబర్ తేదీ 20 ప్రజాపాలన ప్రతినిధి: తెలంగాణ రాష్ట్రంలోని మహబూబ్ నగర్-రంగారెడ్డి-హైదరాబాద్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో మా అభ్యర్థిగా అయినేని.సంతోష్ కుమార్ ను ప్రకటిస్తున్నాం. వారు అధ్యాపకుల సమస్యల పరిష్కారం కోసం కొన్ని సంవత్సరాలుగా నిరంతరంగా పని చేస్తున్నారు. ప్రస్తుతం మన రాష్ట్రంలో ఇప్పటికీ గేలిసిన ఎమ్మెల్సీలు ఏమి చేస్తున్నారు, ఎక్కడ ఉన్నారో అర్థం కాని పరిస్థితి. కొన్ని సంవత్సరాలుగా ప్రైవేట్ విద్య సంస్థలలో పని చేస్తున్న ఉపాధ్యాయులు అధ్యాపకులందరూ తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు,వారి సమస్యలని కనీసం పట్టించుకొనే నాధుడు లేక పోవడం. కరోనా పరిస్థితిలో ఎంతో మంది అధ్యాపకులు తీవ్ర ఇబ్బందుల్లో ఉన్న కనీసం కనికరించ లేదు. ఏ ఒక్కరూ మాట్లాడ లేదు. ఇప్పటికీ ప్రైవేట్ ఉన్నత విద్యసంస్థలలో(ఇంజనీరింగ్, ఫార్మసీ, పాలిటెక్నిక్, ఎంబీఏ, ఎంసిఏ..) అధ్యాపకులు,పాఠశాల ఉపాధ్యాయులు తీవ్ర ఇబ్బందుల్లో ఉన్నారు. విద్య సంస్థలలో యాజమాన్యాలు పని దినాలు, సమయపాలన పాటించారు. ప్రైవేట్ పాఠశాలలో, జూనియర్ కాలేజ్ లో పనిచేస్తున్న ఉద్యోగులనీ వివిధ పనులతో వారిని శ్రమ దోపిడీకి గురిచేస్తున్నారు. ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయుల, జూనియర్ కాలేజ్ లెక్చరర్స్, పాలిటెక్నిక్ కాలేజీ లెక్చరర్స్, అయ యూనివర్సిటీ అధ్యాపకుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని తెలియజేస్తున్నాను. విద్య వ్యవస్థ మార్పు కోసం,ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తాను.రాబోయే ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో మీ అందరి ఆశీస్సులు సహకారం ఉండాలని,ప్రతి ఒక్కరూ మీ యొక్క ఓటును నమోదు చేసుకోవాలని కోరుతున్నాను.ఈ కార్యక్రమంలో పలువురు అధ్యాపకులు పాల్గొన్నారు.మీ శ్రేయోభిలాషి అయినేని.సంతోష్ కుమార్ రాష్ట్ర అధ్యక్షులు దాసరి శ్రీనివాస్ ప్రధాన కార్యదర్శి బి.అనంత రామ్ ప్రధాన కార్యదర్శి కె రాజు కార్యదర్శి

# పైలట్ రోహిత్ రెడ్డికి ఘన స్వాగతం



తాండూర్ ప్రజా పాలన ప్రతినిధి . తాండూర్ శాసనసభ్యులు పైలట్ రోహిత్ రెడ్డి ప్రగతి భవన్ నుండి తాండూర్ కు రావడంతో తాండూరు పట్టణ నాయకులు ప్రజలు ఊరేగింపు తీసి ఘనంగా సన్మానించారు . విలేమున్ చౌరస్తా దగ్గర పెద్ద పూల దండతో ఆయనకు సన్మానం చేశారు. జెడ్ సెక్యూరిటీ సాయంతో ఆయనకు భారీ ఊరేగింపు తీశారు. పోలీస్ స్టేషన్ చౌరస్తా వినాయక చౌరస్తా నుండి భద్రప భద్రేశ్వర చౌరస్తా వరకు ఊరేగింపుగా తీసి భారీ బహిరంగ సభ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో తాంండ్ర పట్టణ అధ్యక్షులు నయుం అప్పు, తాండూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ విట్టల్ నాయక్ ,మున్సిపల్ వైస్ చైర్మన్ దీపా నర్సింలు, కౌన్సిలర్ విజయ రథం పై ఉండి ప్రజలకు స్వాగతం పలుకుతూ అభివాదం చేశారు, ఊరేగింపులో తాండూర్ డివిజన్ టిఆర్ఎస్ నాయకులు గ్రంథాలయ చైర్మన్ రాజు గౌడ్ ,తాండూర్ సీనియర్ నాయకులు విట్టల్ రెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ వెంకట్ రెడ్డి ,దామర్ చెడు సర్పంచ్ నర్సిరెడ్డి ఆంజనేయ స్వామి దేవాలయ కమిటీ చైర్మన్ సంజీవరావు తదితరులు ఊరేగింపు కార్యక్రమంలో పాల్గొన్నారు. అధిక సంఖ్యలో ప్రజలు కార్యకర్తలు పాల్గొన్నారు.

# బాలకృష్ణ కాలనీలో మౌలిక వసతులు కల్పించాలని కార్పొరేటర్ కు వినతి



మేడిపల్లి, నవంబర్ 20 (ప్రజాపాలన ప్రతినిధి)రామంతాపూర్ భగయత్ బాలకృష్ణ కాలనీలో త్రాగునీరు, రోడ్లు, కరెంట్, డ్రైనేజ్ తదితర మౌలిక వసతులు కల్పించాలని కాలనీవాసులు స్థానిక కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకట్ రావుకు వినతి పత్రం అందజేశారు. సమస్యల పైన స్పందించి కార్పొరేటర్ సంబంధిత అధికారులతో చర్చించి వీలైనంత తొందరలోనే అక్కడ నెలకొన్న సమస్యలను పూర్తి చేయిస్తానని కాలనీ వాసులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న కాలనీవాసులు గొలుసుల స్వామి, కే స్వామి, పడిగం నగేష్, అల్లాడి నిరంజన్ గౌడ్, అడ్వకేట్ కృష్ణయ్య, జక్క పర్వతాలు, సోమేష్ కుమార్, పబ్బాల రామకృష్ణ, శ్యామ్, ఓంకార్, వెంకన్న, మహేష్, రమేష్, రాజేష్ గౌడ్ తదితరులు ఉన్నారు.

# ముదిరాజులను బీసీ ఏ గ్రూపులో చేరిస్తే బిసీ 'ఎ' గ్రూపులో ఉన్న 56 కులాలకు తీవ్ర అన్యాయం

హైదరాబాద్ (ప్రజాపాలన ప్రతినిధి ): బి సి ఏ గ్రూప్ పరిరక్షణ సమితి రాష్ట్ర కన్వీనర్ మానస గణేష్ ఆధ్వర్యంలో బి సి సాధికారత భవన్లో జరిగిన రౌండ్ టేబుల్ సమావేశంలో వక్తలు మాట్లాడుతూ బి సి ఏ గ్రూపులోని వారు సామాజికంగా, ఆర్థికంగా, రాజకీయంగా ముదిరాజులకంటే చాలా వెనుకబడి ఉన్నారన్నారు. వీరిలో కొన్ని కులాల వారు కుల వృత్తుల మీద ఆధారపడి బ్రతికేవారున్నారని.నేడు వృత్తులు కనుమరుగవుతున్న క్రమంలో వలస కూలీలుగా,స్త్రీలు ఇంటి పని (పాచి) వారుగా జీవనం వెళ్లబుచ్చుతున్నారని తెలిపారు. అంతేకాక అనేక సంచార కులాలు బిసీ 'ఎ' గ్రూపులో ఉన్నారు. వీరు సంస్కృతిక కులాలుగా ఉంటూ బిక్షాటన చేస్తూ జీవించుచున్నారు. ఉదా: పిచ్చకుంట్ల (వంశధార), బుడబుక్కల, కాటికాపర, బాలసంతు, బహురూపుల, దొమ్మెర, పాముల,పంబాల, పెద్దమ్మలవాళ్లు,యల్లమ్మల వాళ్లు, మొండి, వడ్డెర, పూసలి కులాల వారు ఉన్నారు. వీరుకాక మరికొన్ని కులాలకు చెందిన ఉప కులాలు కూడా ఉన్నవి. 56 బి.సీ



'ఎ' గ్రూపు కులాల్లో కనీసం స్థానిక సంస్థలలో కూడా పోటీ చేయలేని కులాలు అనేకం ఉన్నవి. విద్యాపరంగా 5వ తరగతి కన్న ఎక్కువ చదవని సంచార జాతులు ఉన్నవి.వీరు సామెతల కులాలుగా,తిట్ల కులాలుగా ఉండి నేటి సమాజంలో ఆత్మగౌరవం కూడా కోల్పోయి బ్రతుకులు ఈడ్చుచున్నారు. స్థిర నివాసం లేక,జనాభా లెక్కల్లో కూడా లేకుండా, ఆధార్, రేషన్, ఓటరు కార్డు కూడ లేకుండా ఉన్నారు. 70 సంవత్సరముల స్వతంత్ర్య భారతదేశంలో కనీసం ఓటుహక్కు కూడా వినియోగించుకోలేని దీనస్థితిలో ఈ సంచార బిక్షాటన కులాలు బిసీ 'ఎ' గ్రూపులో ఉన్నవి. వీరు ప్రభుత్వం తమ కోసం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను తెలుసుకొని వినియోగించుకునే స్థితిలో లేరు. కాని ఇట్టి కులాల సరసన వీరికన్న అభివృద్ధి చెందిన ముదిరాజులను బి.సీ. 'ఎ' గ్రూపులో చేర్చడం వల్ల ఈ కులాల వారు మరింతగా అణగదొక్కబడి ప్రభుత్వం తమకు అందించే కొద్దిపాటి రిజర్వేషన్లను కాని, సంక్షేమ పథకాలను కాని వినియోగించుకోలేని ధీనస్థితికి నెట్ట బడతారు. బి.సీ కులాలలో అభివృద్ధిలో ముందు వరుసులో ఉన్న ముదిరాజులను బి.సీ 'ఎ' గ్రూపులో చేర్చడం అంటే బలమైన కోడెగిత్తకు బలహీనమైన కోడెగిత్తకు ఒకే గాటిన మేత (దాన) పెట్టినట్లు ఉంటుందన్నారు. నాటి ఉమ్మడి రాష్ట్రంలో అనంత రామన్ కమీషన్ బి.సీల అభివృద్ధిని, సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని వారిని ఎ, బి, సి, డిలు గా వర్గీకరణ చేయవలసిందిగా ప్రతిపాదించినదని పేర్కొన్నారు. 1970వ సంవత్సరంలో ఆనాటి ప్రభుత్వం ఎ, బి, సి, డి వర్గీకరణ చేసినది. ఈ వర్గీకరణ సామాజిక, ఆర్థిక, రాజకీయ, విద్యా, ఉద్యోగాలు మరియు అట్టి కులాల జనాభా ప్రాతిపదిక ఆధారంగా అత్యంత వెనుకబడిన కులాలను, సంచార కులాలను బి.సీ. 'ఎ' లో చేర్చి వారికి 7% రిజర్వేషన్లు, బి.సీ. 'బి'లో చేతి వృత్తిదారులను చేర్చి వారికి 10% రిజర్వేషన్లు, బి.సీ. 'సి' గ్రూపు వారికి 1% మరియు బి.సీ. 'డి' లో వ్యవసాయం, వ్యాపారం ఇతర అంశాలను దృష్టిలో పెట్టుకొని 31 కులాలను చేర్చి వారికి 7% రిజర్వేషను కల్పించినారు. ఈ మధ్యకాలంలో ముస్లీం మైనార్టీల్లో కూడా వారి వెనుకబాటు తనం ఆధారంగా గుర్తించి వారికి 4% రిజర్వేషన్లు ఇచ్చి బి.సీ. 'ఇ' గ్రూపులో చేర్చడం జరిగింది. ఇంత పద్ధతి ప్రకారం ఎ, బి, సి, డి, వర్గీకరణ జరిగితే ఉన్నట్లుండి ముదిరాజులను ఒకేసారి అమాంతం పై నుండి కిందికి 'డి' నుండి 'ఎ' గ్రూపులోకి మార్చే ప్రయత్నం జరుగుతున్నది. బి.సీ. 'ఎ' గ్రూపు కులాలు వెనుకబడి ఉండి తమకు కెటాయించిన రిజర్వేషన్ను ఉపయోగించుకోలేక పోవుచున్నవన్న విషయాన్ని గ్రహించిన కొన్ని కులాలు ఏదో ఒక వంక చూపి బి.సీ. 'ఎ' గ్రూపులో చేర్చాలని తమ పలుకుబడిని ఉపయోగించి చేయుచున్న కుట్రయే ఈ చర్య అన్నారు. ఇదీ కనుక అమలైతే చిన్న చేపను పెద్ద చేప మింగినట్లే ఉంటుంది. కావున ప్రభుత్వం ముదిరాజులను బి.సీ.'డి' గ్రూపు నుండి 'ఎ' గ్రూపులోకి మార్చే ఆలోచనను మానుకోవాలని యంబిసీ సంఘం డిమాండు చేయుచున్నదన్నారు. ప్రభుత్వ చర్యను వ్యతిరేకించాలని బి.సీ. 'ఎ' గ్రూపు కులాలు ఏకమై ఐక్యంగా నిలబడి వ్యతిరేకించకుంటే రాబోయే రోజుల్లో మరికొన్ని కులాలను ఈ రాష్ట్ర ప్రభుత్వం బి.సీ. 'ఎ' గ్రూపులో చేర్చగలదన్నారు. ఈ రౌండ్ టేబుల్ సమావేశం బి సి ఏ గ్రూప్ పరిరక్షణ సమితి రాష్ట్ర కన్వీనర్ మానస గణేష్ ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమంలో వ్యవస్థపకులు ఎ ఎల్ మల్లయ్య, ఓయూ జె ఏ సి అధ్యక్షుడు డా.ఎల్చల దత్తాత్రేయ, బోయ గోపి, అబ్బు లింగం, నరహరి, శ్రీనివాస్, పోశెట్టి, పాండు, శేఖర్, ఎల్లేష్, బాల నర్సింహా, స్వామి, సంపత్, రవి యాదగిరి విజయ్ లక్ష్మణ్ కృష్ణ రఘుపతి వివిధ జిల్లాల ప్రతినిధులు పాల్గొన్నారు.

తీర్మానాలు

1. బిసి ఎ గ్రూపులోకి ఎవరిని చేర్చాకూడదని అన్ని పార్టీలకు రాజకీయ ప్రతినిధులకు, ప్రభుత్వనికి వినతి పత్రాల సమర్పించడం
2. సానుకూలంగా స్పందించని యెడల నిరసన ప్రదర్శనలు చేయడం

# ఘనంగా మున్నూరు కాపు వన సమారాధన

మధిర రూరల్ నవంబర్ 19 ప్రజా పాలన ప్రతినిధి ఆదివారం నాడు ఘనంగామున్నూరు కాపు వన సమారాధన జరిగిందని మున్నూరు కాపు సభ్యులు తెలిపారు మండలం పరిధిలోఆత్కూరు గ్రామంలోని కీర్తిశేషులు అబ్బూరి రామకృష్ణ మామిడి తోటలో మున్నూరు కాపు కార్తీక మాస వన సమారాధన కార్యక్రమం ముఖ్యఅతిథి జడ్పీ చైర్మన్ లింగాల కమల్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కిషోర్ అడ్వకేట్ సుబ్రహ్మణ్యం వాసంశెట్టి కోటేశ్వరావు రంగశెట్టి కోటేశ్వరరావు సర్పంచ్ చిట్టిబాబు అఖిలపక్ష నాయకులు పాల్గొని మున్నూరు కాపు వన భోజనాల్లో ముందుగా జ్యోతి ప్రజ్వల చేసి మున్నూరు కాపు వన భోజనాలు కార్యక్రమాన్ని ప్రారంభించారు అనంతరం ఈ సందర్భంగా అన్ని రాజకీయ పార్టీలు మాట్లాడుతూ మున్నూరు కాపు ప్రజలకు సభ్యులకు వనభోజనాల శుభాకాంక్షలు అభినందనలు తెలిపారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్తీక మాసంలో మామిడి తోటలో కుటుంబాలు ఒకే చోట కలిసి భోజనం చేయటం శుభదినంగా భావిస్తున్నామని వారు తెలిపారు ఈ సందర్భంగా మున్నూరు కాపు వనభోజనాల్లోఘనంగా ఆటల ఆటపాటలతో ఆనందం జరిగిందని , ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేసిన మున్నూరు కాపు సభ్యులందరికీ ఆహ్వాన సంఘం సభ్యులు ధనిశట్టి శ్రీనివాస్ కోటేశ్వరావు ఎస్ వి ఆర్ శాఖమూడి రంగారావు గుర్రం సురేష్ మిక్కినేని కృష్ణ జింకల కోటేశ్వరరావు గూడేల్లి కిరణ్ దేవిశెట్టి కృష్ణ పసుపులేటి నాగేంద్ర శ్రీనివాసరావు కోరారు అభినందనలు కృతజ్ఞతలు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మున్నూరు సోదరుల కు సోదరీమణులకు అన్ని రాజకీయ పార్టీలు ఉన్న మున్నూరు కాపు సభ్యులందరూ ఈ కార్యక్రమాన్ని మనమందరం కలిసి దిగ్విజయం చేసిన వారందరికీ పేరుపేరునా ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా సాంస్కృతిక అందరు సహకారంతో కార్యక్రమాలు నిర్వహించడం జరిపామని తెలిపారు. అదేవిధంగా మున్నూరు కాపు భోజనాలు సందర్భంగా మున్నూరు కాపు సంఘం క్యాలెండర్ కమిటీ సభ్యులతో ఆవిష్కరణ జరిగిందని తెలిపారు ఈ కార్యక్రమంలో మున్నూరు కాపులు మేము సైతం



అంటూ అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారు ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు సభ్యులు కౌన్సిలర్లు సర్పంచ్లకు చిరు సన్మానం చేసి విద్యార్థులకు మెరిట్ లో సాధించిన మార్కులకు చిరు సత్కారం చేసిన మున్నూరు కాపు సభ్యులు ఈ కార్యక్రమంలో వాటి కౌన్సిలర్ అప్పారావు ఎర్రిపాలెం మండల ఉపాధ్యక్షుడు రామ్ కోటేశ్వరావు నరసింహారావు బాబు సభ్యులు సర్పంచులు వార్డు కౌన్సిలర్లు నాయకులు ప్రజలు పాల్గొన్నారు

# కారోబోర్లకి ప్రత్యేక స్టేటస్ కావాలి: బట్ట విజయ్ గాంధీ



బూర్గంపాడు ( ప్రజా పాలన): గ్రామ పంచాయతీలలో పని చేస్తున్నటువంటి కారోబార్లు ప్రత్యేక స్టేటస్ ఇప్పించుట మరియు వేతనాలు పెంచుట గురించి బట్టా విజయ్ గాంధీ ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ కారోబార్స యూనియన్ అధ్యక్షుడు మేక.వెంకట నర్సయ్య గ డిసిసి-సభ్యులు%డ% ఎమ్మెల్యే పోదేం.వీరయ్య వినతి పత్రం అందజేసిన పంచాయతీ సిబ్బంది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూగత 30 సంవత్సరాల నుండి రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 12000 మంది గ్రామపంచాయితీలలో పని చేస్తున్న కారోబార్లు ఇంటిపన్ను వసూలు చేయడం, గ్రామపంచాయితీలోని 30 రకాల రికార్డుల నిర్వహణ,శానిటేషన్ నిర్వహణ,త్రాగు నీరు,మురికి కాలువల నిర్వహణ,వీధి దీపాల నిర్వాహణ గ్రామ పంచాయితీ కార్యదర్శికి విధులలో అతనికి అసిస్టెంట్ గా పనులు చేయడం,గ్రామసర్పంచ్ కు,కార్యదర్శులకు,ప్రజలకు వారదిలాగా ఉండడం మరియు తెలంగాణ ప్రభుత్వం తీసుకువచ్చిన సంక్షేమ పథకాలను గ్రామ స్థాయిలో ప్రజలకు చేరవేయుటలో కారోబార్ల పాత్ర కీలకం,24 గంటలు గ్రామంలో అందుబాటులో ఉంటున్నది కారోబార్లు మాత్రమే...కానీ ప్రభుత్వం తీసుకువచ్చిన జివో నెం 51 తేది: 14.10.2019 ద్వారా గ్రామ పంచాయతీలో పని చేస్తున్న వారందరూ కూడా మల్టీ పర్పస్ వర్కర్లుగా పని చేయాలని 51 జి.వో రావడం వల్ల రికార్డుల నిర్వహణ చేయవలసిన కారోబార్ల గ్రామపంచాయితీ శ్రీ కార్యదర్శికి అసిస్టెంట్ పంచాయితీ కార్యదర్శిగా నియమించగలరని గ్రామ పంచాయితీలలో పని చేస్తున్న సిబ్బంది అందరికి కూడా కనీస వేతనం 15,500 రూ ఇవ్వగలరనీ మరియు గ్రామ పంచాయితీ కారోబార్లకు కనీస వేతనం 20,500 రూ,రాష్ట్ర ప్రభుత్వం పైన తెలిపిన విషయాలపై మాకు తగిన న్యాయం జరిగే వరకూ మీ వంతుగా మాకోసం పోరాటం చేయాలని డిసిసి సభ్యులు ఎమ్మెల్యే శ్రీ పొదేం.వీరయ్య గారికి వినతి పత్రం అందజేయడం జరిగినది..ఈ కార్యక్రమంలోఅధ్యక్షుడుమేక.వెంకటనర్సయ్య, గౌరవ అధ్యక్షులు ఏనుగుల.వెంకన్న, రెడ్డి మల్ల బిక్షం,ప్రధాన కార్యదర్శి నల్లమోతుల.పూర్ణచంద్రరావు, పుట్టి.రాజేష్,ఇట్టబోయిన శ్రీకాంత్,చుక్క క్రిష్ణ ప్రసాద్,నల్లబోతు.అనిల్ పెంకె దారుగా శైల లక్ష్మణ్ రావు,నక్కా నర్సింహారావు కువ్వారపు రామకృష్ణ,తాటి.రామారావు, ఎల్లబోయిన, నర్సింహారావు,కోటమర్తి రామకృష్ణ జమ్మీ సాయి రామ్ ఆవులూరి రాంబాబు సుంకర క్రిష్ణప్రసాద్ చెన్నారావు,శ్రీను తాటి.కృష్ణ,విజయ భాస్కర్,చైతన్య తదితరులు పాల్గొన్నారు....




## దసరా - దీపావళి సమ్మేళనం



హైదరాబాద్. ప్రజా పాలన ప్రతినిధి నవంబర్, 20 బండ్ల గూడ జాగిర్ అరమైసమ్మ దేవాలయ ప్రాంగణంలో జంట నగరాల కురుమ సంఘం ఆధ్వర్యంలో 44 వ దసరా - దీపావళి సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. ఈ సమ్మేళనానికి రాష్ట్ర వ్యాప్తంగా కురుమ సంఘం నాయకులు , మహిళలు పాల్గొన్నారు. ఈ సమ్మేళనంలో ఒగ్గు కళాకారుల విన్యాసాలు , మహిళల బతుకమ్మ ఆటలతో సందడి చేశారు. వీటితో పాటు చిన్నారులకు ఆటపోటీలను కూడా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హెూంమంత్రి మహమ్మద్ అలీ , ఎం.ఎల్.సి ఎగ్గే మల్లేశం , కర్ణాటక మాజీ మంత్రి రెవన్న , జోగులంబా గద్వాల్ జిల్లా జెడ్.పి చైర్మన్ సరితతిరుపతయ్య , క్యామ మల్లేష్ , కార్పొరేటర్లు తదితరులు పాల్గొన్నారు. కురుమలు అందరూ గర్వపడే విధంగా ఎనిమిది కోట్లు పెట్టి అరమైసమ్మ ఆలయాన్ని పునరుద్ధరించారని , వచ్చే సంవత్సరం నుండి ఇలాంటి సమ్మేళనలు మాకు సీఎం కేసీఆర్ గారి ఇచ్చిన ఆత్మ గౌరవ భవనం లో జరుపుకుంటాం అని ఎం.ఎల్.సి ఎగ్గే మల్లేశం తెలిపారు. సీఎం కేసీఆర్ గారు కురుమలకు పెద్ద పీట వేస్తూ గొర్రెల పంపిణీ కార్యక్రమం ఏర్పాటు చేసి తెలంగాణ రాష్ట్ర కురుమలను ఆదుకుంటున్నందుకు వారికి మా కురుమల తరపున కృతజ్ఞతలు తెలుపుతున్నామని ఎం.ఎల్.సి ఎగ్గే మల్లేశం తెలిపారు. తెలంగాణ రాష్ట్రం లో కురుమ సోదరులకు పెద్ద పీట వేస్తూ ముందుకు తీసుకెళ్తూనందుకు చాలా సంతోషంగా ఉందని కర్ణాటక మాజీ మంత్రి రెవన్న తెలిపారు. వీటితో పాటు యాదగిరిగుట్ట ఆలయాన్ని అత్యంత సుందరంగా తీర్చిదిద్దినందుకు చాలా సంతోషంగా ఉందని ఆయన తెలిపారు.

## పంజాబ్ పద్ధతిలో పాత పెన్షన్ విధానాన్ని రాష్ట్రంలో పునరుద్ధరించాలి

సీపీఎస్ ఉపాధ్యాయ, ఉద్యోగ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కమలాకర్



జన్నారం, నవంబర్ 20, ప్రజాపాలన: పంజాబ్ పద్ధతిలాగానే తెలంగాణ రాష్ట్రం సీపీఎస్ పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని సీపీఎస్ ఉపాధ్యాయ,ఉద్యోగ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు దాముక కమలాకర్ డిమండ్ చేశారు. ఆదివారం మంచిర్యాల జిల్లా జన్నారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ పంజాబ్ రాష్ట్ర ప్రభుత్వం 2004 నుండి ప్రభుత్వ ఉద్యోగులకు అమలు పరుస్తున్నా కాంట్రిబ్యూటరీ పెన్షన్ పథకం (సీపీఎస్)ను రద్దు పరుస్తూ తిరిగి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరిస్తూ ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి భగవంత్ సింగ్ మాన్ నిర్ణయం తీసుకున్నారని ఇదే విధంగా తెలంగాణ రాష్ట్రం నిర్ణయం తీసుకోవాలని కోరారు. తెలంగాణలో 2 లక్షల మంది ఉద్యోగులు సీపీఎస్ కోసం ఎదురుచూస్తున్నారని సీపీఎస్ అంశం రాష్ట్ర పరిధిలోనే ఉందని పంజాబ్ వల్ల రుజువైందని సీపీఎస్ రద్దు కోసం త్వరలోనే ఉధ్యమ కార్యచరణను రూపొందిస్తామనిన్నారు. ఈ సమావేశంలో సంఘం నాయకులు రమేష్, షఫీక్, సురేష్, కాంతయ్య, నాగన్న తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి పదనుండి బర్తర్ఫ్ చెయ్యాలి: మాల మహానాడు



చొప్పదండి నవంబర్ 19 ప్రజాపాలన రిపోర్టర్ శంకరపట్నం:దళిత జెడ్పీ చైర్మన్ కన మల్ల విజయ పట్ల అగ్రవర్ణ కుల దురంకారం తో వ్యవరిస్తున్న టీ.అర్.ఎస్ ఎమ్మెల్సీ పాడికౌసిక్ రెడ్డిని వెంటనే ఎమ్మెల్సీ పదవినుంచి బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు చొప్పదండి మండల మాల మహానాడు అధ్యక్షులు కునమల్ల చందయ్య.ఈ రోజు పట్టణంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత కొంత కాలంగా జెడ్పీ చైర్మన్ విజయ పట్ల కుల దురంకారంతో మహిళల అనే గౌరవ లేకుండా,ఆమెకున్న హెూదాను లెక్కచేయకుండా అవమానిస్తూ మానసిక క్షోభకు గురిచేస్తూ,విధులకు ఆటంకం కలిగిస్తున్న ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి కబర్దార్, దొంగ దారిలో డబ్బుకోసం పదవులు తాకట్టు పెట్టిన కాంగ్రెస్ నుండి టీ.అర్.ఎస్ లో చేరిన నువ్వు పెద్ద మోసగనివి కబర్దార్.వెంటనే చైర్మెన్ వియజకు భహిరంగంగ క్షేమాపన చెప్పాలని మండల మాలమహానాడు తరపున డిమాండ్ చేస్తూ హెచ్చరిస్తున్నా ము.లేదంటే మాలంత ఎక్షమై నిభరతం పడతాం కబార్దర్ అన్నారు. ఈ కార్యక్రమంలో మండల సంయుక్త కార్యదర్శి పురుసోత్తప్ కనకయ్య, పట్టభద్రుల సంఘం ఉపాధ్యక్షులు బత్తుల నరేంద్ర,కదారి గంగరాజు,రాజలింగం,సంభోజి సునీల్,ఎలుగు రాజేందర్, గోపాల నర్సయ్య, సోషల్ మీడియా కన్వీనర్ నార్సింగం తదితరులు పాల్గొన్నారు.

# ముదిరాజులకు దక్కని సంక్షేమ ఫలాలు

జన్నారం, నవంబర్ 20, ప్రజాపాలన: తెలంగాణ రాష్ట్రంలోవి ప్రతి నియోజకవర్గంలో ముదిరాజులు ఉన్నప్పటికీ అత్యధిక బలమైన సామాజిక వర్గంగా ఉన్న ముదిరాజులకు ప్రభుత్వపరంగా దక్కాల్సిన ఫలాలు పూర్తిస్థాయిలో దక్కడం లేదని ముదిరాజ్ మహాసభ మండల అధ్యక్షుడు దండవేణి చంద్రమౌళి ముదిరాజ్, ముదిరాజ్ మహాసభ యువజన విభాగం మంచిర్యాల జిల్లా కార్యదర్శి ఐలవేణి నరసయ్య ముదిరాజ్, ముదిరాజ్ మత్స్యకార సొసైటీ ఉపాధ్యక్షుడు సిరవేణి పెద్దిరాజుం ముదిరాజ్ (పోన్కల్) ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగాతెలంగాణ ముదిరాజ్ మహాసభ మంచిర్యాల జిల్లా ఆధ్వర్యంలో జన్నారం పట్టణంలో ఈనెల 21న తెలంగాణ ముదిరాజ్ మహాసభ ఆవిర్భావ దినోత్సవం జెండా వండుగ మత్స్యకార దినోత్సవం గోడపత్రాలను ఆదివారం మండల కేంద్రంలోని జన్నారం ప్రెస్ క్లబ్ లో ఆవిష్కరించారు. ముదిరాజులు





గ్రామ గ్రామాన పెద్దమ్మతల్లికి ప్రతిరూపంగా ఉన్న పసుపు కుంకుమలతో కూడిన ముదిరాజ్ జెండా ఎగరవేసి ముదిరాజ్ జాతి ఆత్మగౌరవాన్ని నిలబెట్టాలని పిలుపునిచ్చారు. అనంతరం ముదిరాజులు మాట్లాడుతూ గత నాలుగు దశాబ్దాలుగా పెండింగ్లో ఉన్న బిసి డి నుండి బీసీ ఏ కు మార్చే అంశాన్ని ఇటీవల సుప్రీంకోర్టు రాష్ట్ర బీసీ కమిషన్ ద్వారా పరిష్కరించుకోవాలని సూచించిన నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి బీసీ కమిషన్ ద్వారా ముదిరాజులను బిసి ఏ లోకి మార్చాలని తెలంగాణ ముదిరాజ్ మహాసభ తరపున డిమాండ్ చేస్తున్నామన్నారు. తెలంగాణ రాష్ట్రం కోసం పోలీస్ కిష్టయ్యతో సహా 84 మంది ముదిరాజ్ బిడ్డలు ఆత్మార్పణం చేసుకున్న ముదిరాజులకు ఎలాంటి గుర్తింపు లభించలేదని, నవంబర్ 21 ముదిరాజ్ మహాసభ ఆవిర్భావ దినోత్సవ పాటు ప్రపంచ మత్స్యకారుల దినోత్సవం పురస్కరించుకొని ముదిరాజులు ప్రతి గ్రామంలో పెద్దమ్మతల్లి పసుపు కుంకుమలతో కూడిన ముదిరాజ్ జెండాను ఎగరవేసి ముదిరాజ్ జాతి ఆత్మగౌరవాన్ని నిలబెట్టుకోవాలన్నారు.

ఈ సందర్భంగా మండల ముదిరాజులు మాట్లాడుతూ మండలంలోని 29 గ్రామపంచాయతీలో గాను 9 గ్రామ పంచాయతీలు ముదిరాజులు నివానముండి జీవనం కొనసాగిన్తున్నారు. మత్స్యకార సొసైటీలో పోన్కల్ గ్రామపంచాయతీ ముదిరాజులకు మాత్రమే సభ్యత్వం కలిగి ఉన్నారన్నారు. మిగతా ఎనిమిది గ్రామపంచాయతీలలో ముదిరాజులకు, మత్యకార సొసైటీలో సభ్యత్వం లేకుండా జీవనాదారం లేకుండా, జీవనం కొనడానికి చాలా కష్టంగా ఉందని, వారికి కూడా మత్స్యకార సొసైటీలో సభ్యత్వం కల్పించాలని మండలంలోని వివిధ గ్రామల ముదిరాజులు కోరారు. ఈ కార్యక్రమంలో బోయిని రాజన్న ముదిరాజ్, పోన్కల్, గుర్రపు రవి ముదిరాజ్, జన్నారం, ముదిరాజ్ మహాసభ మండల ఉపాధ్యక్షుడు ముద్దుల శంకర్ ముదిరాజ్, ముదిరాజ్ సంఘం కోశాధికారి గుర్రపు రవి ముదిరాజ్, రెడ్డివేణి శంకరయ్య ముదిరాజ్,గుర్రపు లక్ష్మణ్ ముదిరాజ్, గుర్రపు జగన్ ముదిరాజ్, గుర్రపు సురేష్ ముదిరాజ్, గుర్రపు రాజు ముదిరాజ్ చింతలపల్లి, ముదం రవి ముదిరాజ్ పెరకోండ రాజన్న ముదిరాజ్ బాదంపల్లి, సింగాసాని సంతోష్ ముదిరాజ్, సింగాసాని రమేష్ ముదిరాజ్, దండవేణి శ్రీధర్ ముదిరాజ్, దండవేణి శ్రీనివాస్ ముదిరాజ్ చేర్లపల్లి, పాంబాల నరసయ్య ముదిరాజ్ కవ్వాల్, పాల్గొన్నారు.

## కూలి, భూమి పోరాటాలను ఉధృతం చేస్తాం: కొండమడుగు నర్సింహ



చౌటుప్పల్, నవంబర్ 20 (ప్రజాపాలన ప్రతినిధి) భూమిలేని పేదలకు ప్రభుత్వ మిగులు భూములు పంచాలని, కనీస కూలీ రోజుకు 600 ఇవ్వాలని జిల్లా వ్యాప్తంగా పోరాటాలను ఉదృతం చేస్తామని, జాతీయ గ్రామీణ ఉపాధిహామీ చట్ట పరిరక్షణ కోసం పోరాటాలను కొనసాగిస్తామని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కొండమడుగు నర్సింహ తెలియజేసినారు. ఆదివారం స్థానిక కందాల రంగారెడ్డి భవనంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం మండల ఆరవ మహాసభ గంగాదేవి సైదులు, మామిడి స్వరూప అధ్యక్షతన జరగగా మహాసభకు ముఖ్య అతిధులుగా నర్సింహ పాల్గొని మాట్లాడుతూ యాదాద్రి భువనగిరి జిల్లా వ్యాప్తంగా గత 50, 60 సంవత్సరాలుగా ప్రభుత్వ భూములను పేదలు సేద్యం చేసుకుని జీవిస్తున్నారని వారందరికీ వెంటనే నూతన పాస్బుక్కులు ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసినారు. జిల్లాలో ఆరు మండలాల్లో కొనసాగుతున్న భూ పంపిణీ నిషేధాన్ని ఎత్తివేయాలని కోరినారు. గత ఎనిమిది సంవత్సరాలుగా అత్యంత నిరుపేదలైన వ్యవసాయ కూలీలు, పేదలు ఇండ్లు, ఇళ్ల స్థలాలు లేక ఓకే ఇంట్లో మూడు నాలుగు కుటుంబాలు కాపురం చేస్తూ అనేక అవస్థలు పడుతున్నారని వారందరికీ డబల్ బెడ్ రూమ్ ఇండ్లను, ఇండ్ల స్థలాలు ఉన్నవారికి ఇంటి నిర్మాణానికి 5 లక్షల రూపాయలు తక్షణ ఇవ్వాలని అన్నారు. మూసీ ప్రాంతంలో వ్యవసాయ పనులు చేసే కూలీలు మరియు పత్తి చేలల్లో పనిచేసే వ్యవసాయ కూలీలు విషకాలుష్యంతో అనేక జబ్బులకు గురవుతున్నారని వ్యవసాయ కూలీలు నివసించే ప్రాంతాలలో ప్రభుత్వము ఇంటింటికి ఆరోగ్య సర్వే నిర్వహించి కూలీలకున్న జబ్బులకు ప్రభుత్వమే బాధ్యతగా వైద్యం అందించాలని డిమాండ్ చేసినారు. ఇంకా గ్రామాలలో అర్హత కలిగిన నిరుపేదలు పెన్షన్ల కోసము దరఖాస్తులు చేసుకొని ఎదురుచూస్తున్నారని వారందరికీ పెన్షన్లు ఇవ్వాలని కోరారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ఎన్నో పోరాటాల ఫలితంగా సాధించుకున్న జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని ఎత్తివేయాలని పెద్ద కుట్ర చేస్తుందని దీనిని వ్యవసాయ కూలీలు జాతీయ గ్రామీణ ఉపాధి కార్మికులు ఐక్యంగా పోరాడి చట్టాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ఉన్నదని నర్సింహ తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో ఐలు జిల్లా నాయకులు తడక మోహన్, వ్యవసాయ కార్మిక సంఘం మండల ప్రధాన కార్యదర్శి బొజ్జ బాలయ్య, జిల్లా కమిటీ సభ్యులు బోయ యాదయ్య పాల్గొని మాట్లాడగా మహాసభలో చింతల సుదర్శన్, పొట్ట వెంకటయ్య, రాపోలు పద్మ, మానే సాలయ్య, గుండబోయిన సబిత, మీసాల శ్రీను, యాట బాలరాజు, నత్తి నరేష్, సంగం సత్తయ్య, జంగం అంజయ్య, సంగం సత్తమ్మ, ప్రమీల, దేవరశెట్టి సురేష్, కొండ రమేష్ తదితరులు పాల్గొన్నారు,

## రైతు సంఘం జిల్లా ద్వితీయ మహాసభలను జయప్రదం చేయండి



చౌటుప్పల్, నవంబర్ 20 (ప్రజాపాలన ప్రతినిధి): చౌటుప్పల్ పట్టణంలో నవంబర్ 22న జరిగె రైతు సంఘం యాదాద్రిభువనగిరి జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని రైతు సంఘం జిల్లాప్రధాన కార్యదర్శి మాటూరి బాలరాజు గౌడ్ అన్నారు. స్థానిక కందాల రంగారెడ్డి భవన్ చౌటుప్పల్ లో రైతు సంఘం చౌటుప్పల్ మండల 5వ మహాసభల లో ముఖ్య అతిథిగా పాల్గొనిమాట్లాడుతూ రైతుల పట్ల పాలకుల చిన్న చూపుతో దేశ ప్రాథమిక రంగం అయిన వ్యవసాయ రంగాన్ని సంక్షోభంలోకి నెట్టిందన్నారు. రాఫెల్ కుంబకోనాన్ని తలదన్నే వ్యవసాయ కుంభకోణం కేంద్ర ప్రభుత్వం చేస్తుందని అన్నారు. నూతన వ్యవసాయ చట్టాలతో వందలాది మంది రైతుల ప్రాణాలను బలిగొన్నది. రైతుల మహాపోరాటంతో దిగివచ్చిన కేంద్రం చట్టాలపట్ల వెనక్కి తగ్గినా రైతులపై అక్రమ కేసలు ఎత్తివేయలేదన్నారు. విద్యుత్ సంస్కరణ చట్టంతో రైతులకు మోటార్లకు మీటర్లు బిగించే కుట్ర జరుగుతుందన్నారు. ధరణి పోర్టల్ లో ఉన్న సాంకేతిక సమ్యస్యలు పరిష్కరించి పెండింగ్ లో ఉన్న పాస్ పుస్తకాలు ఇవ్వాలని అన్నారు. ఏక కాలంలో రైతులకు లక్ష రూపాయల ఋణ మాఫీ చేయాలన్నారు. రెవిన్యు సదస్సులు నిర్వహించి గ్రామాల్లో పేరుకుపోయిన భూ సమస్యల్ని పరిష్కరించాలన్నారు. యాదాద్రిభువనగిరి జిల్లాలో కాల్వల్లో భూములు కోల్పోయిన రైతులకు పరిహారం అందించాలని త్రిబుల్ ఆర్ లో భూములు కోల్పోతున్న రైతులకు ప్రత్యామ్నాయంగా భూములు ఇవ్వాలి. పోడు భూములకు పట్టా పాస్ పుస్తకాలు అందివ్వాలని జిల్లాలో రైతాంగ సమస్యలపై చర్చించి భవిష్యత్తు ఉద్యమాలకు రూపకల్పన చేసేందుకు చౌటుప్పల్ లో జరిగే జిల్లా మహాసభలకు 300 మంది ఎంపిక చేయబడిన ప్రతినిధులు హాజరవుతున్నారని రైతులు ఈ మహాసభల జయప్రదం చేయగలరని అన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు బూరుగు కృష్ణా రెడ్డి చేరిక అలివేలు, మాజీ %ూా జూ% చైర్మన్ చీరిక జీవ రెడ్డి %ూాజూ% డైరక్టర్ బోరెం నర్సి రెడ్డి, నాయకులు ఆకుల ధర్మయ్య, సామిడి అంజి రెడ్డి, మాడగొని మారయ్య, సప్పిడి లక్ష్మా రెడ్డి, చింత పల్లి నర్సి రెడ్డి, ఎల్కరాజు యాదగిరి, అంతటి అశోక్, గుడేటి నర్సింహా, కొండే శ్రీశైలం, ఇట్ట బోయిన శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

## కల్వారి టెంపుల్ ఆధ్వర్యంలో నిత్యవసర సరుకుల పంపిణీ



బోనకల్, నవంబర్ 20 ప్రజాపాలన ప్రతినిధి: మండల పరిధిలోని కలకోట గ్రామం కల్వరి టెంపుల్ పాస్టర్ సుంకర ఏసుబాబు ఆధ్వర్యంలో ఇటీవల కాలంలో గుండె ఆపరేషన్ చేయించుకున్న యంగల శ్రీను కి ఆదివారం నిత్యవసర సరుకులు,పండ్లు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఫాస్టర్ సుంకర యేసు బాబు మాట్లాడుతూ యంగల శ్రీను ఏసుప్రభు ఆశీర్వాదాలతో త్వరగా కోలుకోవాలని ప్రభువును వేడుకుంటున్నాను. ఈ కార్యక్రమంలో సహాయ సేవకులు యాకోబు, బందెల ముత్తయ్య తోటపల్లి ఏసు, నారపోగు ముక్కంటి, ఏసు కటికల శ్యాంబాబు వేము కిషోర్ యూత్ సభ్యులు ,సంఘస్తులు వారు పాల్గొన్నారు.

## ఆర్టీఐ బ్రతకాలంటే ఆర్టీఐని ప్రచారం చేయాలి




పెద్దపల్లి నవంబరు 20ప్రజాపాలన రిపోర్టర్ శంకరపట్నం :పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని గాయత్రి డిగ్రీ కళాశాలలో కౌన్సిల్ ఫర్ సిటిజన్ రైట్స్ (సిసిఆర్) సంస్థ అధ్యక్షులు మంచికట్ల అనిల్ కుమార్ అధ్యక్షతన ట్రైనర్ గా ఆర్.టి.ఐ. 2005 చట్టం పై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మారుమూల ప్రాంతాల వరకు సమాచార హక్కు చట్టం (ఆర్టీఐ ఆక్ట్) పై అవగాహన మరియు అవినీతి నిర్మూలన, సామాజిక అభివృద్ధి, అలాగే చట్టాలపై అవగాహన కోసం స్వచ్ఛంద కార్యక్రమాలు నిర్వహించే సరళిని విద్యార్థిని విద్యార్థులకు, కాలేజీ యజమాన్యం మరియు వివిధ గ్రామాల నుండి వచ్చిన ప్రజలకు అవగాహన కల్పించడం జరిగింది. తర్వాత ఆర్టీఐ చట్టంపై అవగాహన కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు సమాచార హక్కు చట్టంపై పరీక్ష నిర్వహించి, సిసిఆర్ సంస్థ తరపున వారికి ప్రోత్సాహక పత్రాలు అందించడం జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థులకు సిసిఆర్ సంస్థ అధ్యక్షులు పలు సూచనలు చేసారు. సమాజంలో జరుగుతున్న అవినీతి నిర్మూలనకు, సమాజ అభివృద్ధికి, తమ గ్రామ - పట్టణ అభివృద్ధి కోసం సమాచార హక్కు చట్టాన్ని ఎలా ఉపయోగించాలో తెలియజేశారు. అలాగే సిసిఆర్ సెంట్రల్ కమిటీ సభ్యులు సి హెచ్. శ్రీనివాస్ మాట్లాడుతూ ఆర్టీఐ చట్టం వినియోగించి, తమ చుట్టూ వున్న సమాజం లో జరుగుతున్న అవినీతి అక్రమాలను వెలుగులోకి తీసుకువచ్చే ప్రయత్నం చేయాలన్నారు. ఆర్టీఐ ద్వారా సమాచారం రాని పరిస్థితుల్లో కోర్టు అండ్ లీగల్ పరిధి గురించి సిసిఆర్ జోనల్ లీగల్ సెక్రటరీ ఎ. ధీరజ్ విద్యార్థులకు వివరించారు. సిసిఆర్ పెద్దపల్లి జిల్లా కమిటీ సభ్యులు గంధం ప్రశాంత్ ఆర్గనైజర్ గా ఈ అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్. కరుణాకర్, వేముల సూర్య నారాయణ, విద్యార్థిని, విద్యార్థులు, కాలేజీ యజమాన్యం, వివిధ జిల్లాలు - గ్రామాల నుండి వచ్చిన ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## షమీమ్ ను ఆదుకున్న ముస్లిం సేవా సమితి..



తల్లాడ, నవంబర్ 20 (ప్రజాపాలన న్యూస్): మండలంలోని నారాయణ పురం గ్రామానికి చెందిన షేక్ షమీం కొంతకాలంగా క్యాన్సర్ తో బాధపడుతూ ఆర్థికంగా ఇబ్బంది పడుతోంది. ఈ విషయం తెలుసుకున్న ముస్లిం సేవసమితి ప్రతినిధులు ఆదివారం 11,600 ఆర్థిక సహాయం అందించారు ఈ కార్యక్రమంలో అధ్యక్షులు షేక్ కమల్, కార్యదర్శి షేక్ గాలిబ్, షేక్ మస్తాన్, షేక్ నిజం ,షేక్ హైమత్, షేక్ షరీఫ్, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీకృష్ణ నామ సంకీర్తనలు రుద్రహెూమం



మేడిపల్లి, నవంబర్ 20 (ప్రజాపాలన ప్రతినిధి): పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని పర్వతాపూర్లో శ్రీకృష్ణ దత్త గో సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో శ్రీ కృష్ణ నామ సంకీర్తనలు, రుద్రహెూమం,గోపూజ, శ్రీకృష్ణ హారతి పలు పూజా కార్యక్రమాలను భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా 25వ డివిజన్ కార్పొరేటర్ దొంతిరి హరిశంకర్ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం తీర్థప్రసాదాలను స్వీకరించారు.

## క్షతగాత్రులను పరామర్శించిన బీసీ కమిషన్ సభ్యులు శుభప్రద్ పటేల్



వికారాబాద్ బ్యూరో 20 నవంబర్ ప్రజా పాలన : వికారాబాద్ ఆర్టీసీ బస్సు ప్రమాద బాధితులను పరామర్శించామని బీసీ కమిషన్ మెంబర్ శుభప్రద పటేల్ మున్సిపల్ చైర్ పర్సన్ చిగుళ్లపల్లి మంజుల రమేష్ అన్నారు. ఆదివారం వికారాబాద్ మునిసిపల్ పరిధిలోని అనంతగిరి ఘాట్ రోడ్డులో వికారాబాద్ డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు బ్రేక్ ఫెయిల్ అయి నిండు గర్భిణిలా ఉన్న ఆర్టీసీ బస్సు బోల్తా పడింది. రోడ్డు ప్రమాదంలో గాయపడి.. వికారాబాద్ ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న క్షతగాత్రులను, వారి కుటుంబ సభ్యులను రాష్ట్ర బీసీ కమిషన్ సభ్యులు శుభప్రద్ పటేల్ తో కలిసి వికారాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ చిగుళ్లపల్లి మంజుల రమేష్ పరామర్శించడం జరిగింది. ఈ సందర్భంగా వారి ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకుని, మెరుగైన చికిత్స అందించాలని డాక్టర్లకు సూచించడం జరిగింది. వీరితోపాటు వికారాబాద్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ చిగుళ్లపల్లి రమేష్ కుమార్ ఉన్నారు.

# విజ్ఞానార్జనకు కేంద్ర బిందువు గ్రంథాలయాలు

### వికారాబాద్ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్



వికారాబాద్ బ్యూరో 20 నవంబర్ ప్రజా పాలన : విజ్ఞానార్జనకు కేంద్ర బిందువుగా గ్రంథాలయాలు విలసిల్లుతున్నాయని వికారాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ అన్నారు. ఆదివారం జిల్లా కేంద్ర గ్రంథాలయంలో 55వ గ్రంథాలయాల జాతీయ వారోత్సవాలు జిల్లా కేంద్ర గ్రంథాలయం సంస్థ అధ్యక్షుడు సుశీల్ కుమార్ గౌడ్, కార్యదర్శి సురేష్ బాబుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ముగింపు సమావేశంలో ముఖ్య అతిథులుగా రాష్ట్ర బీసీ కమిషన్ మెంబర్ శుభప్రద్ పటేల్ వికారాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ తాండూర్ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి రాష్ట్ర గ్రంథాలయాల సంస్థ అధ్యక్షుడు శ్రీధర్ అయాచితం మున్సిపల్ చైర్ పర్సన్ చిగుళ్లపల్లి మంజుల రమేష్ దోమ ఎంపిపి అనసూయ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ... ప్రతి విద్యార్థి సమయం దొరికినప్పుడల్లా గ్రంథాలయాలను ఉపయోగించుకోవాలని, గ్రంథాలయాల్లో విషయపరిజ్ఞానం ఉంటుందని సూచించారు. సెల్ ఫోన్ లను పక్కనపెట్టి పుస్తకాలను చదివినప్పుడే పరిజ్ఞానం పెరుగుతుందన్నారు. యువత చెడు వ్యసరాలకు అలవాటుపడకుండా పుస్తకాలకు దాసోహం కావాలన్నారు. లైబ్రరీ చైర్మన్ సుశీల్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ... వికారాబాద్ జిల్లా లో 17 గ్రంథాలయాలు ఉన్నాయని,అవి దినస్థితిలో వాటిని పట్టించుకొని అభివృద్ధి చేయాలని ఎమ్మెల్యేలను కోరారు.జిల్లాలో ఈ లైబ్రరీల ఏర్పాటు కృషి చేయాలని అన్నారు. వికారాబాద్ జిల్లా గ్రంథాలయంలో విద్యార్థులకు అవసరమైన ప్రతి పుస్తకాన్ని అందుబాటులో ఉంచడం జరిగిందని, పోటీ పరీక్షలకు అవసరమగు అనేక పుస్తకాలు ఉన్నాయన్నారు. పోటీ ప్రపంచంలో చదువులో సైతం పోటీపడుతూ ఉద్యోగాలు సాధించాలని కోరారు. అనంతరం వార్షికోత్సవంలో భాగంగా నిర్వహించిన వివిధ పోటీలలో పాల్గొని ఉత్తమ ప్రతిభ చూసిన విద్యార్థులకు బహుమతుల ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాల విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు శ్రోతలను అలరించాయి.


## ప్రజాపాలన

**జాతీయ తెలుగు దినపత్రిక తెలుగురాష్ట్రాల్లో విస్తృత పర్చేందుకు మా బిజినెస్ అసోసియేట్స్‌ను మీకు పరిచయం చేస్తున్నాం. దిగువ ఇవ్వబడిన బిజినెస్ అసోసియేట్స్ 'ప్రజాపాలన' జాతీయ తెలుగు దినపత్రికలో వార్తా సంబంధ విషయాల్లో,ప్రకటనలు స్వీకరించేందుకు,ప్రజాపాలన దిన పత్రిక చందా విషయమై ఎప్పుడూ మీకు అందుబాటులో ఉంటారు.**

**బిజినెస్ అసోసియేట్స్-టెలిఫోన్ నెంబర్లు**

| | | | | |
|---|---|---|---|---|
| నరోత్తమ్‌రెడ్డి | - | మేడిపల్లి | - | 9346970159 |
| వెంకటస్వామి | - | మంచిర్యాల | - | 9515048103 |
| ఎం. గైబులు | - | వికారాబాద్ | - | 9704570475 |
| టి.రాంబాబు | - | శేర్లింగంపల్లి | - | 6301925113 |
| సత్య కిషోర్ | - | అమీర్‌పేట | - | 6309723472 |
| బోడ మనోహర్ నంద | - | కరీంనగర్ | - | 9492927684 |
| రాజేందర్ ప్రసాద్ | - | ఖమ్మం | - | 7013953536 |
| పి.ఎన్.శ్రీనివాస్ | - | మధిర | - | 9030821362 |
| గంజిగుంట్ల వెంకన్న | - | పాలేరు | - | 9848895405 |
| పసుపులేటి ఈశ్వర్‌తేజ | - | మధిర రూరల్ | - | 6305269141 |
| ఆర్.శ్రీనివాస్ | - | ఎర్రుపాలెం మండలం | - | 8501020885 |
| బుక్య.శ్రీను | - | బోనకల్ | - | 8688810293 |
| సి.మల్లేష్ | - | ఇబ్రహీపట్నం | - | 9618028334 |
| దుంపాల రాజేష్ | - | మేడ్చల్ | - | 9000178307 |
| వై.నర్సింహులు | - | తాండూరు | - | 7207677049 |
| టి.సురేష్ చారీ | - | ఆసిఫాబాద్ | - | 9000983108 |
| డి.భాస్కర్ | - | బెల్లంపల్లి | - | 9440018863 |
| ఐ.నర్సింహయ్య | - | జన్నారం రూరల్ | - | 9493314399 |
| గొట్టె సురేందర్ | - | మంచిర్యాల టౌన్ | - | 9248528680 |
| గొడ్లబాబూరావు | - | తల్లాడ | - | 9848236015 |
| ఎల్.వెంకట్ | - | మందమర్రి | - | 8106891666 |
| మహమ్మద్ హాఫీజుద్దీన్ | - | కేతనపల్లి | - | 9701844456 |
| సాయిబాబు | - | భద్రాద్రి కొత్తగూడెం | - | 9603149645 |
| ఎన్.బండయ్య | - | చేవెళ్ల | - | 9959032940 |
| నరేందర్ | - | చేవెళ్ల | - | 9490148304 |
| ఎం.పరమేష్ | - | శంకరపల్లి | - | 7989723793 |
| ఊదిరి మహేష్ | - | చౌటుప్పల్ | - | 9550941419 |
| జి.అర్జున్ | - | శంకరపట్నం | - | 7386777544 |
| ఎం.యాదయ్య | - | చేవేళ్ల నియోజకవర్గం | - | 8328236516 |
| ఎం.మురళీ | - | షాబాద్ | - | 9989770468 |


## నూతన జాతీయ విద్యా విధానాన్ని ఉపసంహరించుకోవాలి: ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కన్వీనర్ పూజ



ఇబ్రహీంపట్నం నవంబర్ తేదీ 20ప్రజాపాలన ప్రతినిధి:భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ ఇబ్రహీంపట్నం మండల్ కమిటీ ఆధ్వర్యంలో ఎస్ఎఫ్ఐ ఆల్ ఇండియా మహాసభల సందర్భంగా నూతన జాతీయ విద్యా విధానం పైన ఎస్సీ ఎస్టీ హాస్టల్లో లో సెమినార్ నిర్వహించడం జరిగింది. ఈ సెమినార్ కు ముఖ్య అతిథులు రాష్ట్ర గర్ల్స్ కన్వీనర్ పూజ గారు గారు హాజరై మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నూతన జాతీయ విద్యా విధానం విద్యారంగానికి అసమానతలు పెంచుతుందని అన్నారు. ఈ విద్యా విధానం అమలయితే పేద మధ్యతరగతి విద్యార్థులకు దూరం చేయడంలో ఒక భాగమే అని మండిపడ్డారు. విద్య వ్యవస్థని పూర్తిగా కార్పొరేటులకు కట్టబెట్టే పేదవారికి విద్య అందని ద్రాక్షగా మారుతుందని అన్నారు. ఈ నూతన జాతీయ విద్యా విధానాన్ని ఉపసహరించుకోవాలని కోరారు.లిఎస్ఎఫ్ఐ ఇబ్రహీంపట్నం మండల అధ్యక్షుడు ఏర్పుల తరంగ్ఎస్ఎఫ్ఐ 17వ ఆల్ ఇండియా మహాసభలు హైదరాబాద్ లోని ఉస్మానియా యూనివర్సిటీలో 13 నుంచి 16 వరకు జరుగుతున్నాయని అన్నారు. ఈ మహాసభలకు దేశవ్యాప్తంగా ఉన్న విద్యార్థి ప్రతినిధులు, మేధావులు హాజరవుతున్నారని కోరారు. ఈ మహాసభలలో దేశవ్యాప్త విద్యార్థి ఉద్యమ నిర్మాణం కోసం కార్యచరణ రూపొందిస్తారని అన్నారు. ఈ మహాసభలను విజయవంతం చేయాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి బి శంకర్, గర్ల్స్ కో కన్వీనర్ మమత, జిల్లా నాయకులు జంగయ్య వంశీ వినోద్ విద్యార్థులు పాల్గొన్నారు,

## ఈ నెల 27న ప్రభుత్వ డిగ్రీ కళాశాల పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



మంచిర్యాల టౌన్, నవంబర్ 20, ప్రజాపాలన: మంచిర్యాల డిగ్రీ కళాశాల 1975 - 1990 సంవత్సరాల పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం ఈనెల 27వ తేదీన ఏర్పాటు చేయనున్నట్లు మాజి ఎమ్మెల్సీ కోక్కిరాల ప్రేమ్ సాగర్ రావు తెలిపారు. ఆదివారం మంచిర్యాలలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ పూర్వ విద్యార్థులను ఒకే చోట సమ్మేళనం చేయాలనే సంకల్పంలో భాగంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈనెల 27వ తేదీన గోదావరి రోడ్ లోని పద్మనాయక ఫంక్షన్ హాల్ లో ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు పూర్వ విద్యార్థుల సమ్మేళనం కొనసాగుతుందని చెప్పారు. ఈ సమ్మేళనానికి రాష్ట్రం, ఇతర రాష్ట్రాల్లో నే కాకుండా విదేశాల్లో స్థిరపడిన పూర్వ విద్యార్థులు హాజరు కానున్నట్లు ఆయన వివరించారు. విద్యాబుద్ధులు నేర్పిన అధ్యాపకులు తో పాటు కళాశాలలో విద్యాభ్యాసం చేసి రాజ్యాంగ బద్ధ పదవుల్లో ఎమ్మెల్యేలుగా పని చేసిన వారికి సన్మాన కార్యక్రమం ఉంటుందని ఆయన తెలిపారు. అనంతరం పూర్వ విద్యార్థుల సంఘం అధ్యక్షుడు ప్రభాకర్ రావు మాట్లాడుతూ అపూర్వ సమ్మేళనంలో విద్యార్థులు పెద్ద సంఖ్యలో తరలివస్తారని భావిస్తున్నట్లు తెలిపారు. పూర్వ విద్యార్థులు ఇచ్చే విరాళాలు పూర్తిగా కళాశాల అభివృద్ధి కోసం కేటాయిస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థుల సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి విజయ్ కుమార్, సభ్యులు సుల్తాన్ ,అహ్మద్, రవికుమార్ ,హేమ చందర్ , అనిల్ కుమార్ ,సుధాకర్ రెడ్డి, అనిల్ కుమార్, ఎజాజ్ అహ్మద్, విజయ్ కుమార్ సోని, యుగేందర్ పూర్ణచంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులుగా ఎన్నికైన దోనూరు రాంరెడ్డి



చౌటుప్పల్, నవంబర్ 20 (ప్రజాపాలన ప్రతినిధి):తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల యూనియన్ యాదాద్రి భువనగిరి జిల్లా ద్వితీయ మహాసభలో జిల్లా ఉపాధ్యక్షులుగా చౌటుప్పల్ పట్టణ కేంద్రానికి చెందిన ఆంధ్రప్రభ విలేకరి దోనూరు రాంరెడ్డి గారిని ఏకగ్రీవంగా ఎన్నిక చేశారు ఈ సందర్భంగా దోనూరు రామిరెడ్డి మాట్లాడుతూ జర్నలిస్టు సమస్యలపై పోరాటం చేయడానికి ఎల్లవేళలా అందుబాటులో ఉండి జర్నలిస్టు సమస్యల పరిష్కారం కొరకు కృషి తెలిపారు

## వెంకటాపురంలో గోపాలరావు ఆధ్వర్యంలో వనసమారాధాన



తల్లాడ, నవంబర్ 20 (ప్రజాపాలన న్యూస్): తల్లాడ మండలంలోని వెంకటాపురం గ్రామంలో ఆదివారం సకలజనుల సామూహిక వన సమారాధన నిర్వహించారు. స్థానిక టిఆర్ఎస్ నేత ఏరువా గోపాలరావు ఆధ్వర్యంలో కార్యక్రమం ఏర్పాటుచేశారు. సత్తుపల్లి టిఆర్ఎస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ ఇటువంటి వన సమారాధన నిర్వహించాలని కోరారు. అనంతరం సత్యవతి 20 చీరలను, 4 పంచెలను గ్రామస్తులకు అందించారు. ఈ కార్యక్రమంలో తెరాస సీనియర్ నాయకులు జక్కంపూడి కృష్ణమూర్తి, గోపిశెట్టి వెంకటేశ్వర్లు, ఇమ్మనేని ప్రసాద్ రావు, దొడ్డా శ్రీనివాస్ రావు, దుపాటి సత్యవతి, పొట్రూ శ్రీను, ముత్తుకొరి మల్లాచారి, కోటేశ్వరరావు, నాలవెల్లి వెంకటేశ్వర రావు, షేక్ యాకుబ్ పాషా, షేక్ మౌలాలి, భద్రయ్య, ఎరువా రామారావు, షేక్ అక్బర్, సరికొండ హరీష్ రాజు పాల్గొన్నారు.

## తల్లాడలో అయ్యప్ప స్వాముల మహా పడిపూజ



తల్లాడ, నవంబర్ 20 (ప్రజా పాలన న్యూస్):తల్లాడలోని గౌడ బజార్లో శనివారం రాత్రి అయ్యప్ప స్వాముల మహా పడిపూజ కార్యక్రమం నిర్వహించారు. పూజారి మణికంఠ శర్మ పడిపూజ నిర్వహించారు. ఈ సందర్భంగా అయ్యప్ప సంకీర్తనాలతో ఆ ప్రాంతమంత మార్మోగింది. ఈ కార్యక్రమంలో మొక్కా ఉపేంద్ర, శ్రీదేవి దంపతులు ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. ఈలప్రోలు వెంకట్ బృందంచే ప్రత్యేక గేయాలను ఆలపించారు. ఈ కార్యక్రమంలో ఎర్రి నరసింహారావు, కొమ్మినేని రామయ్య, విజయ రెడ్డి, నాగులు, తదితరులు పాల్గొన్నారు.

## స్వామిఅయ్యప్ప దేవాలయం ఆలయంలో మండల పూజలు



మధిర నవంబర్ 20 (ప్రజా పాలన ప్రతినిధి) మధిర పట్టణంలోని అయ్యప్ప నగర్ లో వేంచేసి ఉన్న శ్రీ స్వామి అయ్యప్ప దేవాలయంలో ఆదివారం జరిగిన ఉదయాస్తాం పూజలో శీలం చెన్నారెడ్డి దంపతులు పాల్గొని. స్వామివారి 15వ మండల పూజల్లో భాగంగా ఆలయంలో ఈ ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఈరోజు అన్నదాత అయ్యప్ప స్వామి భక్తులకు పోలూరు శ్రీకృష్ణ దంపతులు శ్రీధర్ స్వామి కుటుంబ సభ్యులు, మాలధారులకు వారు అన్నదానం చేశారు. ఈ సందర్భంగా వారి కుటుంబ సభ్యులు మాట్లాడుతూ అన్నం పరబ్రహ్మ స్వరూపం అన్నారు పేదవాడి ఆకలి తీర్చేందుకు ప్రతి ఒక్కరూ అన్నదానాలు చేయాలన్నారు ప్రతి సంవత్సరం అయ్యప్ప స్వామి ఆలయంలో అయ్యప్ప శివ గోపయ్య స్వామి గోవిందా భవాని మాలదారులకు అన్నదానం ఏర్పాటు చేయడం అభినందనీయం అన్నారు మా కుటుంబం సభ్యులతో ఈ కార్తీకమాసం ఆదివారం నాడు స్వామి అయ్యప్ప దేవాలయంలో అన్నదానం చేయటం స్వామి అయ్యప్ప దీవెనలు అందరికీ ఉండాలని అయ్యప్ప స్వామి కృపకు పాత్రులు కావాలని వారు తెలిపారు ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు చలవాది శ్రీనివాస్ ధర్మారావు అర్చకులు గురుస్వామి బత్తుల శ్రీనివాసరావు పసుపులేటి నాగేంద్ర శ్రీనివాస్ చెరుపల్లి శ్రీధర్ మైనీడి జగన్మోహన్ రావు పుల్లారావు అప్పారావు భక్తులు అయ్యప్పలు స్వాములు తదితరులు పాల్గొన్నారు.

## పాల్వాయి గోవర్ధన్ రెడ్డి 86వ జయంతి ఘనంగా నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ



చౌటుప్పల్, నవంబర్ 20 (ప్రజాపాలన ప్రతినిధి): చౌటుప్పల్ మున్సిపాలిటీ లోని రాజీవ్ స్మారక భవన్లో మాజీ ఎమ్మెల్యే ఎంపీ మంతి వర్యులు పాల్వాయి గోవర్ధన్ రెడ్డి 86వ జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు ముప్పిడి సైదులు గౌడ్ ఓ బి సి ఉపాధ్యక్షుడు తిరుపతి రవీందర్ మాట్లాడుతూ నీతికి నిజాయితీకి మారుపేరు పాల్వా గోవర్ధన్ రెడ్డి అని కొనియాడారు నేటి తరానికి కాంగ్రెస్ పార్టీలో పని చేస్తున్న యువత పాల్వాయి గోవర్ధన్ రెడ్డిని ఆదర్శంగా తీసుకోని పార్టీ అభివృద్ధి కృషి చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో బోయ దేవేందర్ ఊదరి శ్యాంసుందర్ పల్సం సత్యం ముదిరాజ్ మల్కాపురం నరసింహ బత్తుల శ్రీహరి బొంగు రమేష్ ఆవుల యేసు ఎర్రగోని లింగస్వామి ఊదరి మహేష్ బోయ సంపత్ ఊదరి రాజు జానీ తదితరులు పాల్గొన్నారు,

## విద్యార్థుల మృతి తీవ్ర విచారకరం: డా.కోట రాంబాబు



మధిర రూరల్ నవంబర్ 20 ప్రజా పాలన ప్రతినిధి ఆదివారం నాడు మధిర మున్సిపాలిటీ పరిధిలో మడుపల్లి గ్రామానికి చెందిన విద్యార్థులు నీలం జశ్వంత్, శీలం వెంకట నర్సిరెడ్డి నిన్న విహారయాత్ర కు వెళ్లి ప్రమాద వశాత్తు నీటమునిగి మరణించగా వారి మృతదేహాలకు టీఆరెస్ పార్టీ జిల్లా నాయకులు డా.కోట రాంబాబువారు అర్పించి వారి కుటుంబాలను ఓదార్చారు. ఆ భగవంతుడు పిల్లల ఆత్మకు శాంతి చేకూర్చాలని, వాళ్ళ కుటుంబాలకు ధైర్యం, ఓదార్పు ప్రసాదించాలని కోరి వారి అంతిమ యాత్రలో పాల్గొన్నారు.

## చట్టాలపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలి: వైరా ఏసిపి రెహమాన్

### వంగవీడు గ్రామంలో కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం



మధిర నవంబర్ 19 (ప్రజాపాలన ప్రతినిధి) ప్రజలు చట్టాలపైన సాంఘిక దురాచారాలపైన నేరాల పట్ల ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని వైరా ఏసిపి రెహమాన్ పేర్కొన్నారు. శనివారం మండల పరిధిలోని వంగవీడు గ్రామంలో ఆ గ్రామ సర్పంచ్ బొగ్గుల పద్మావతి అధ్యక్షతన కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏసీపీ రెహమాన్ మాట్లాడుతూ సామాజిక దురాచారాలు సైబర్ నేరాలు పట్ల అవగాహన కలిగి ఉండాలన్నారు. మహిళలు రక్షణ కోసం సి టీమ్స్ ను ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. ఏదైనా అత్యవసరం వచ్చినప్పుడు 100 నెంబర్ కు డయల్ చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మధిర సీఐ మురలి రూరల్ ఎస్సై నరేష్ టౌన్ ఎస్ఐ సతీష్ కుమార్ మరియు బోనకల్ ఎర్రుపాలెం టౌన్ ఎస్సైలు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఖబడ్దార్ ఎంపీ అరవింద్

### ఎమ్మెల్సీ కవితపై ఆరోపణలు అర్ధరహితం
### 5వ వార్డు కౌన్సిలర్ పలుగుట్ల ప్రవలిక కృష్ణ



వికారాబాద్ బ్యూరో 19 నవంబర్ ప్రజా పాలన : ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితపై నిజామాబాద్ బీజేపీ ఎంపీ ధర్మపురి అర్వింద్ చేసిన అనుచిత వ్యాఖ్యలపై 5వ వార్డు కౌన్సిలర్ పలుగుట్ల ప్రవలిక కృష్ణ మండిపడ్డారు. ఎంపీ అరవింద్ ఖబడ్దార్ అంటూ ఓ ప్రకటనలో హెచ్చరించారు. ఎమ్మెల్సీ కవితపై అభాండాలు వేస్తే చూస్తూ ఊరుకోమని అన్నారు. కేసీఆర్ కుటుంబంపై మాట్లాడే హక్కు ఆయనకు లేదన్నారు. పసుపు బోర్డుపై దొంగ బాండ్ పేపర్ రాసి రైతులను మోసం చేసి గెలిచిన ఘనత ఎంపీ అరవింద్‌ది అని విమర్శించారు. ఇప్పటికైనా ఆయనకు చిత్తశుద్ధి ఉంటే తన పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర రాజకీయాలను కలుషితం చేస్తున్నారని, ఓ కళంకంగా మారుతున్నారని అన్నారు. కవితపై అనవసర ఆరోపణలు చేస్తే తీవ్ర పరిణామాలు ఉంటాయని హెచ్చరించారు. సీఎం కేసీఆర్, ఎమ్మెల్సీ కవితకు అరవింద్ వెంటనే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.

## గీత కార్మికులకు తెరాస ప్రభుత్వం అండగా ఉంటుంది: చొప్పదండి ఎమ్మెల్యే సుంకె రవిశంకర్



కొడిమ్యాల, నవంబర్ 20 (ప్రజాపాలన ప్రతినిధి): కొడిమ్యాల మండలం పూడూరు గ్రామానికి చెందిన చల్లూరి శ్రీనివాస్ గౌడ్ గత రెండు నెల క్రితం గీత వృత్తిలో భాగంగా తాడిచెట్టు ఎక్కే క్రమంలో మోకు జారి గాయాలు కాగా తెలంగాణ తాడి టాఫర్ కార్పొరేషన్ సొసైటీ నుండి ఆర్థిక సహాయం గా 15 వేల రూపాయల చెక్కును ఆదివారం రోజున చొప్పదండి శాసనసభ్యులు సుంకె రవిశంకర్ బూరుగుపల్లి లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బాధితుడు చల్లూరి శ్రీనివాస్ గౌడ్ కు అందజేశారు.లబ్ధిదారుడు చల్లూరి శ్రీనివాస్ గౌడ్ తెలంగాణ ప్రభుత్వానికి ముఖ్యమంత్రి కేసీఆర్, చొప్పదండి శాసనసభ్యులు సుంకె రవిశంకర్, తాడి టాపర్ కార్పొరేషన్ చైర్మన్ బుర్ర వెంకటేశం గౌడ్ , ఐఏఎస్ కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కొడిమ్యాల సింగిల్ విండో చైర్మన్ మేనేని రాజనర్సింగరావు, తెరాస మండల అధ్యక్షులు పులి వెంకటేష్ గౌడ్, కొండగట్టు దేవస్థానం డైరెక్టర్ ఒల్లాల లింగ గౌడ్, సీనియర్ నాయకులు మొగిలిపాలెం రమేష్, అనుమాండ్ల అజయ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# 15వ వార్డులో ఉషోదయం కార్యక్రమం

### వార్డు కౌన్సిలర్ చిట్యాల అనంతరెడ్డి



వికారాబాద్ బ్యూరో 20 నవంబర్ ప్రజాపాలన : 15వ వార్డులోని సమస్యలను పరిష్కరించడమే లక్ష్యంగా ఉషోదయం ( మార్నింగ్ వాక్ ) కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని కౌన్సిలర్ చిట్యాల అనంతరెడ్డి అన్నారు. ఆదివారం వికారాబాద్ మున్సిపల్ పరిధిలోని 15వ వార్డులోని అపరిష్కృత ప్రజా సమస్యలను ఉషోదయం కార్యక్రమంలో భాగంగా ప్రజలను అడిగి తెలుసుకుంటున్నారు. ఈ సందర్భంగా 15వ వార్డ్ కౌన్సిలర్ చిట్యాల అనంతరెడ్డి మాట్లాడుతూ ఉదయం 5 గంటల నుండి 11 గంటల వరకు 15వ వార్డుకు సంబంధించిన అన్ని కాలనీలను గల్లీ గల్లీ తిరిగి సమస్యలను అడిగి తెలుసుకుంటున్నానని తెలిపారు. ప్రతి ఆదివారం ఉదయం ఐదు గంటలకు ఉషోదయం కార్యక్రమం ప్రారంభమవుతుందని వివరించారు.ఉషోదయం కార్యక్రమంలో భాగంగా ఎల్ఐసి బిల్డింగ్ పక్కన గలలి లిలాలాగూడ, కార్తికేయ నగర్, కొత్త కలెక్టరేట్ ముందు గల కాలనీలోని ఇంటింటికి వెళ్లి కాలనీ వాసుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. మున్సిపల్ సిబ్బంది డ్రైవర్లు చెత్త సేకరణలో నిర్లక్ష్యం వహించరాదని సూచించారు. మున్సిపల్లో పనిచేసే డ్రైవర్లు ప్రతి ఒక్కరు చెత్త సేకరణ,వార్డు పరిశుభ్రతలో నిబద్ధతతో పనిచేసి కాలనీలి లివాసులకు సహకరించాలని స్పష్టం చేశారు. శానిటేషన్ సిబ్బంది ప్రతి ఒక్కరూ వార్డు వార్డులో చెత్తను సేకరించి వార్డు పరిశుభ్రతకు కృషి చేయాలి అన్నారు. ముఖ్యంగా శానిటేషన్ డ్రైవర్లు ప్రజలతో కలగలుపుగా మాట్లాడుతూ చెత్తను సేకరించాలని హితవు పలికారు. ప్రజల నుంచిఎలాంటి ఫిర్యాదులు రాకుండా జాగ్రత్త పడాలని, చెత్త సేకరణలో నిర్లక్ష్యం వహించరాదని సూచించారు. అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ పైప్ లైన్ ఏమన్నా సమస్యలు ఉంటే ఈ ఫోన్ నంబర్ ద్వారా 9440 032 356 కు తెలియజేయాలని 15వ వార్డ్ కౌన్సిలర్ అనంతరెడ్డి తెలిపారు.ఆసాకేత్ నగర్, కమాల్ నగర్ కాలనీలో సీసీ రోడ్డు సమస్యను వికారాబాద్ జిల్లా శాసనసభ్యులు ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ దృష్టికి తీసుకెళ్లి సిసి రోడ్ సమస్యను త్వరగా పరిష్కరిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాలనీ వాసులులి లికృష్ణ ,నాగయ్య,ఉదయ్ , విట్టల్ రెడ్డి, వెంకటేష్, పాపిరెడ్డి ,జీవన్ కుమార్, బంధయ్య, టీచర్ బుచ్చయ్య, పోలీస్ గోపాల్, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ మృత్యుంజయ స్వామి దేవాలయంలో ఏకాదశి మహా అన్నాభిషేకం



మధిర నవంబర్ 20 ప్రజాపాలన ప్రతినిధి మున్సిపాలిటీ పరిధిలో స్థానిక మృత్యుంజయ స్వామి దేవాలయంలో ఏకాదశి మహా అన్నాభిషేకం ఘనంగా భక్తులచే నిర్వహించారు ఈ ముఖ్యఅతిథి జడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజు హాజరైశ్రీ మృత్యుంజయ స్వామివారి దేవస్థానం లో కార్తీక్ మాసం సందర్భంగా ఈరోజు "ఏకాదశ మహా అన్నాభిషేకం" పూజా భక్తుల ఘనంగా ఈకార్యక్రమం జరిపించినారు ఈ కార్యక్రమం ఆలయ ప్రధాన పూజారి రాయప్రోలు వెంకట సత్యనారాయణ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించినారు ఏకాదశ మహా అన్నాభిషేకం పూజ కార్యక్రమానికి జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజు, ఆలయ చైర్మన్ వంకాయలపాటి నాగేశ్వరరావు, వ్యవసాయ సహకార సొసైటీ చైర్మన్ బిక్కి ప్రసాదు, మరియు ఆలయ ఉద్యోగి రాధ్హా మ్మ, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి పూజా కార్యక్రమాన్ని తిలకించి తీర్థ ప్రసాదములు స్వీకరించి స్వామి కృప పాత్ర అయ్యారు.

## టీఎస్ యుటిఎఫ్ జిల్లా మహాసభల్లో మండల ఉపాధ్యాయ బృందం



బోనకల్ ,నవంబర్ 20 ప్రజాపాలన ప్రతినిధి: టియస్ యుటియఫ్ ఖమ్మం జిల్లా 5వ మహా సభల్లో బోనకల్ మండల ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.ఆదివారం వైరా పట్టణంలో జరిగిన టియస్ యుటియఫ్ ఐదవ జిల్లా మహాసభల్లో బోనకల్ మండలం నుండి అత్యధిక సంఖ్యలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ఈసందర్భంగా టియస్ యుటియఫ్ జిల్లా కోశాధికారి వల్లం కొండ రాంబాబు ,మండల ప్రధాన కార్యదర్శి గుగులోతు రామకృష్ణ మాట్లాడుతూ సిపిఎస్ విధానాన్ని రద్దు చేయాలని, బదిలీలు, పదోన్నతులు చేపట్టాలని,అప్గ్రేడేషన్ చేసిన పండిట్, పిఇటీ పోస్టులలో వారికి పదోన్నతులు ఇవ్వాలని, కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన నూతన విద్యావిధానాని నిలుపుదల చేసి డియస్సీ నిర్వహించాలని, ఆదాయ పన్ను స్లాబులను మార్పులు చేయాలని,కెజిబివి , యుఆర్ యస్ సిబ్బందిని రెగ్యులర్ చేయాలని,బిసి వేల్పర్ పాఠశాల సమయాన్ని మార్చి అనేక తీర్మానాలు ఈ మహాసభలో చేసినట్లు తెలియజేశారు.ఈమహాసభల్లో టీఎస్ యుటిఎఫ్ మండల అధ్యక్షులు బి ప్రీతం ,కోశాధికారి కె.రమేష్, ఉపాధ్యక్షులు యంసిఇర్ చంద్రప్రసాద్,సధాబాబు కె.సౌ భాగ్యలక్ష్మి, నిర్మల, రాణి,భవాని, బిసివేల్పేర్ రాష్ట్ర నాయకులు లెవీన్, పి.గోఫాల్ రావు, మురళి, చిన్నరంగారావు, రామకృష్ణ, రంజాన్ అలీ, రాములు, నరసింహారావు, శ్రీనివాసరావు, రామారావు తదితరులు తదితరులు పాల్గొన్నారు.

## అధికారులు రైతులపై కనికరం చూపించాలి



బోనకల్ ,నవంబర్ 20 ప్రజాపాలన ప్రతినిధి: మండలంలో రైతులు సాగు చేసిన వరి పంట పొట్ట దశలో కంకులు పాలు పోసుకునే దశలో ఉన్న ఈ తరుణంలో నాగార్జునసాగర్ నీళ్లు అందక పొలములు ఎండిపోతున్నాయని గోవిందపురం ఏ రైతు భాగం నాగేశ్వరరావు అధికారులను వేడుకుంటున్నారు. గత నెల నుంచి వారబంధి అని చెప్పి నీరు సక్రమంగా పంట పొలాలకు అందటం లేదని, సాగర్ లో పూర్తిస్థాయిలో నీరు ఉన్నాగాని పంట పొలాలకు నీరు అందటం లేదని డిసెంబర్ నెల వరకు నీటిని పూర్తిస్థాయిలో ఇస్తే వరి పంటను కాపాడిన వారవుతారని, అధికారులు కనీసం ఆయకట్టు రైతుల సమావేశం కూడా ఏర్పాటు చేయటం లేదని, ఏ పంటకు ఎంత నీళ్ళు ఇవ్వాలన్న విషయం మీద అధికారులు తెలియజేసుకోవాలని, కావున మండలంలో ఉన్న ప్రజాప్రతినిధులు స్పందించి నీళ్లు విడుదల చేసే ఏర్పాటు చేయాలని ఒక రైతుగా అధికారులను కోరుతున్నాను. ఇకనైనా అధికారులు స్పందించి చేతికొచ్చిన పంట నష్టం వాటిల్లకుండా రైతులపై కనికరం చూపించాలని అధికారులను కోరుకుంటున్నాము.

## ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన




హైదరాబాద్ (ప్రజాపాలన ప్రతినిధి ): పేదలకు ప్రాథమిక వైద్య సేవలు అందించేందుకు ఆదివారం పంజాగుట్టలోని గ్రేటర్ రాయలసీమ అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ కార్యాలయ ఆవరణలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. చేయూత చారిటబుల్ కృషి, జ్యోతి, టీ ఎక్స్ హాస్పిటల్స్ లైన్స్ క్లబ్ ల భాగస్వామ్యంతో నిర్వహించిన వైద్య శిబిరాన్ని మాజీ ఐపీఎస్ అధికారి హనుమంత రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైద్యులు కరణ్ పటేల్, జనరల్ ఫిజీషియన్ రీటా, గైనకాలజీ వైద్యురాలు అరుణాలు రోగులను పరిశీలించారు. ఈ వైద్య శిబిరంలో బీపీ షుగర్ తో పాటుష పలు వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి ఉచితంగా మందులను అందించారు. కార్యక్రమంలో శ్యామలారెడ్డి, రమణారెడ్డి, రవీందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పిల్లల చదువుల్లో తల్లిదండ్రులు బాధ్యత కీలకమైనది: సర్పంచ్ యంగల దయా మనీ



బోనకల్, నవంబర్ 20 ప్రజాపాలన ప్రతినిధి :పిల్లల చదువుల్లో ఉపాధ్యాయులతో పాటు విద్యార్థుల తల్లితండ్రుల పాత్ర కీలకమైనదని సర్పంచ్ యంగల దయామణి అన్నారు. శనివారం రాత్రి 7 గంటలకు మండలంలోని కలకోట ప్రాథమికొన్నత పాఠశాల ఆవరణంలో ఏర్పాటు చేసిన ఉపాధ్యాయలు విద్యార్థుల తల్లిదండ్రుల సమావేశంలో ఆమె పాల్గొన్నారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ విద్యార్థుల క్రమశిక్షణతో చదివి ఉన్నత శిఖరాలు అందుకోవాలంటే ఇంటిదగ్గర తల్లిదండ్రుల పర్యవేక్షణ తప్పక అవసరమని,వారి ప్రవర్తనను ఎప్పటికప్పుడు తల్లిదండ్రులు గమనిస్తూ ఉండాలని,మంచి చెడులను వారికి వివరించి చెప్పాలని,పాఠశాలలో మంచి బోధన సామర్థ్యం కలిగిన సీనియర్ ఉపాధ్యాయులు ఉన్నారని వారికి గ్రామం నుండి సహాయ సహకారాలు అందించాలని, అమ్మ ఒడి తరవాత తరగతి గదే పిల్లల భవిష్యత్ ను తీర్చిదిద్దే ముఖ్యమైన ప్రదేశం అని అన్నారు.ప్రభుత్వం ద్వారా అన్ని సౌకర్యాలు కల్పిస్తామని,పాఠశాలలో గ్రౌండ్ ఫ్లోర్ లో కూడా సీసీ కెమెరాలు ఏర్పాటు చేయిస్తామన్నారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు జ్ఞానీ మాట్లాడుతూ ప్రతి నెల మూడవ శనివారం మీటింగ్ ఏర్పాటు చేయాలన్న ప్రభుత్వం ఆదేశాలకు అనుగుణంగా ఈ మీటింగ్ ఏర్పాటు చేస్తున్నామన్నారు. పాఠశాల ప్రగతి నివేదికను తల్లి దండ్రులకు చదివి వినిపించి తొలి మెట్టు కార్యక్రమం అమలుతీరు విద్యార్థుల ప్రగతి, మన ఊరు– మనబడి కార్యక్రమం ద్వారా చేపట్టిన పనులు పాఠశాలకు విద్యార్థుల హాజరు మధ్యాహ్న భోజన పథకం అమలు జరుగుతున్న తీరును వివరించారు.పాఠశాల అభివృద్ధిలో గ్రామస్తుల సహకారం మరువలేనిదని అన్నారు.కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులతో పాటు పాఠశాల ఎస్ ఎం సి చైర్మన్ రత్నాకర్, ఉపాధ్యాయులు జ్ఞానేశ్వరచారి,శ్రీనివాస్,కోటేశ్వరరావు,సలీం, నాగేశ్వరావు, సురేష్ బాబు, కోటి,సంగీత సునీత వెంకటేశ్వరావు,మురళి,మధ్యాహ్నం భోజన వంట సిబ్బంది, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## డివైఎఫ్ఐ మండల కమిటీ ఆధ్వర్యంలో ఎస్సై, పోలీస్ అభ్యర్థులకు ఉచిత శిక్షణ



బోనకల్, నవంబర్ 20 ప్రజాపాలన ప్రతినిధి: మండలంలోని ఎస్సై ,కానిస్టేబుల్ అభ్యర్థులకు డివైఎఫ్ఐ మండల కమిటీ ఆధ్వర్యంలో ఉచిత శిక్షణ బోనకల్ షైన్ పాఠశాలలో ప్రతి ఆదివారం నిర్వహించడం జరుగుతుంది. ఈ ఆదివారం ఉచిత శిక్షణ ప్రారంభానికి డివైఎఫ్ఐ మాజీ రాష్ట్ర కమిటీ సభ్యులు దొండపాటి నాగేశ్వరావు అభ్యర్థులను ఉద్దేశించి మాట్లాడుతూ భవిష్యత్తులో ఉద్యోగాలు సంపాదించాలంటే కష్టపడి చదివి ఈ సమాజ మార్పు కోసం పాటుపడాలని పిలుపునిచ్చారు. అనంతరం ఈ యొక్క కార్యక్రమాన్ని మ్యాథమెటిక్స్ ఉపాధ్యాయులు, వికాస సబ్జెక్ట్ నిపుణులు పిల్లలమర్రి శివ నరసింహారావు బోధించడం జరిగింది. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు శివ నరసింహారావు మాట్లాడుతూ ఉద్యోగాలు రావాలంటే మీ లక్ష్యం కోసం ఇష్టపడి చదవాలని, కష్టపడి ఉద్యోగం సంపాదించాలని అభ్యర్థులకు సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ మాజీ జిల్లా ఉపాధ్యక్షులు గూగుల్ నరేష్, డివైఎఫ్ఐ మండల అధ్యక్షులు బానోతు గోపి, డివైఎఫ్ఐ మండల నాయకులు ధరావత్ జగన్, బానోతు గోపి, షేక్ హుస్సేన్ పాల్గొన్నారు.

## ఆంజనేయ స్వామి దేవాలయంలో మకర తోరణం కవచం పీఠం వితరణ



మధిర నవంబర్ 20 ప్రజాపాలన ప్రతినిధి మున్సిపాలిటీ పరిధిలో అంబర్ పేట గ్రామంలో ఆదివారం నాడు శ్రీ ప్రసన్న ఆంజనేయ స్వామివారికి ఆభరణాలు మకర తోరణం,కవచం పీఠం సమర్పించిన వారు మధిర వాస్తవ్యులు కీర్తిశేషులు కోమటీడీ రంగారావు,లక్ష్మీసీతమ్మ జ్ఞాపకార్థం వారి కుమారుడు,కోడలు కోమటిడి నరసింహారావు,నాగ కళ్యాణి మనవలు సాయి అఖిల్,సాయి విష్ణు మరియు కుటుంబ సభ్యులు కోమటిడి శ్రీ నివాసరావు,జ్యోతి, సాయి భరత్,సాయి కిరణ్ ఈ సందర్భంగా వారి కుటుంబానికి స్వామివారికి ప్రత్యేక పూజ చేసి ఆశీర్వదించారు ఈ సందర్భంగా వారు మాట్లాడ్నుతూ ఈ కార్తీక మాస సందర్భంగా ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయంలో పూజ నిర్వహించుకోవడం శుభదినం అని ఆ స్వామి కృప అందరికి ఉండాలని వార్ను తెలిపారు ఈ కార్యక్రమంలో భక్తులు పూజారి తదితరులు పాల్గొన్నారు



మీరు ఇల్లు / స్థలం కొనాలనుకుంటున్నారా...
లేదా అమ్మాలనుకుంటున్నారా?
అయితే ....
ఈ ప్రకటన మీకోసమే
సంప్రదించండి
8886911944

## అంబరీష్ తనయుడితో కాంతార బ్యూటీ రొమాన్స్!



'కాంతార' అనే చిన్న సినిమా హిట్ తో పాన్ ఇండియాలో ఫేమస్ అయిపోయింది సప్తమి గౌడ. ఇందులో అమ్మడు రోల్ చిన్నదే అయినా హిట్ ముందు అన్ని చిన్నబోయాయి. రిషబ్ శెట్టితో పాటు చిన్న చిన్న పాత్రలు సైతం సినిమాలో హైలైట్ అయ్యాయి. నేచర్ బ్యూటీ సప్తమీ గౌడ్ కూడా అలాగే హైలైట్ అయింది. అంతకు ముందు కొన్ని సినిమాలు చేసినా వేటితోనూ రాని గుర్తింపు చిన్న పాత్రతో దక్కించుకుంది. అటుపై సోషల్ మీడియాలో కొత్త ఫోటోలతో వైరల్ గామారడంతో బ్యూటీ మరింత పాపులర్ అయింది. హిట్ తో ఇతర భాషల్లోనూ అవకాశాలు వస్తున్నాయి. తెలుగు మీడియం బడ్జెట్ చిత్రాలు సైతం పిలిచి అవకాశం ఇచ్చే సన్నివేశం కనిపిస్తుంది. తాజాగా ఈ బ్యూటీ 90కాలం నాటి ఓ ప్రేమ కథలోఓ నటిస్తోంది. ఇందులో ప్రముఖ నటుడు అంబీష్ తనయుడు అభిషేక్ హీరోగా నటిస్తున్నాడు.'కాళీ' అనే టైటిల్ తో ఎస్ . కృష్ణ తెరకెక్కిస్తున్నారు. తాజాగా ఈ సినిమాకి సంబంధించి కన్నడ మీడియా వార్తలు హాట్ టాపిక్ గా మారాయి. ఇందులో సప్తమి గౌడ్ హీరోతో ఘాటైన రొమాంటిక్ సన్నివేశాల్లో మెప్పించబోతుందిట.హీరోతో ఇంటిమేట్ సన్నివేశాలు రహస్య గదిలో చిత్రీకరిస్తున్నారుట. హీరో..హీరోయిన్ తోపాటు..దర్శకుడు..కెమెరా మ్యాన్ ఆధ్వర్యంలోనే ఈ సన్నివేశాలు షూట్ చేస్తున్నారుట.కథ డిమాండ్ మేరకే ఇలాంటి సన్నివేశాలు ఉన్నట్లు తెలుస్తోంది. సాధారణంగా కన్నడ సినిమాల్లో రొమాంటిక్ సన్నివేశాలకు పెద్దగా ఆస్కారం ఉండదు.

## బయోపిక్ లో సూర్య సతీమణి!



సూర్య సతీమణి..నటి జ్యోతిక సెకెండ్ ఇన్నింగ్స్ దేదీప్యమానంగా సాగిపోతున్న సంగతి తెలిసిందే. ఓ వైపు మంచి భర్తగా..బిడ్డలకు తల్లిగా సేవలందిస్తూనే... సెలక్టివ్ గా సినిమాలు చేస్తున్నారు. అలాగే సొంత నిర్మాణ సంస్థ పనుల్ని దగ్గరుండి చూసుకుంటున్నారు. సూర్య వ్యక్తిగత సిబ్బందిని సైతం జ్యోతికనే మోనిటర్ చేస్తుంటారు.ఆరకంగా భర్తకు సేవలు చేసుకోవడంలో భాగంగా అదనపు బాధ్యతగా తీసుకున్నారు. రేర్ గా సూర్య నటించిన సినిమా ఈవెంట్లలో సైతం కనిపిస్తుంటారు. అయితే నటిగా కంబ్యాక్ అయిన తర్వాత ఆ తరహా కార్యక్రమాలకు రావడం తగ్గించారు. నేరుగా ఆమె నటిస్తోన్న సినిమా ప్రచార కార్యక్రమాల్లో పాల్గొంటున్నారు. తాజాగా జ్యోతిక కి ఓ బయోపిక్ లో నటించే ఛాన్స్ వచ్చింది.దివ్యాంగ పారిశ్రామిక వేత్త శ్రీకాంత్ బొల్ల జీవిత కథ ఆధారంగా ఓ చిత్రం తెరకక్కుతోంది. ఇందులో శ్రీకాంత్ పాత్రని బాలీవుడ్ నటుడు రాజ్ కుమార్ రావు పోషిస్తున్నారు. %--%సాండ్ కీ అంక్%--% తర్వాత తుషార్ హిరానం దానీ దర్శకత్వం వహిస్తున్నారు. ఇందులో ఓ కీలకమైన పాత్ర బాధ్యతలు జ్యోతికకి అప్పగించారు. ఆ పాత్ర కథని నడపిస్తుందని..తెరపై కనిపించినంత సేపు ఆసక్తికరంగా సాగుతుందని సమాచారం.వాస్తవానికి జ్యోతిక ముందుకు ఈ సినిమాకి సంబంధించి రెండు పాత్రలు వెళ్లాయట. రెండు పాత్రల నేరేషన్ తర్వాత ఓ పాత్రలో నటించడానికి ఒప్పుకున్నట్లు తెలుస్తోంది. అలాగే పారితోషికం విషయంలో జ్యోతిక పట్టు పట్టలేదుట. నిర్మాతలు ఆఫర్ చేసిన బడ్జెట్ లో సర్దుకుంటానని చెప్పారుట. అలాగే మరో పాత్రలో యువ నటి ఆల్యా ఎఫ్ని తీసుకున్నారు.ఈ పాత్ర కూడా సినిమాలో ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తుందని సమాచారం. ఈనెలాఖరుకల్లా సినిమా రెగ్యులర్ షూటింగ్ ప్రారంభించాలని ప్లాన్ చేస్తున్నారు. ముంబై..హైదరాబాద్తో పాటు దేశంలో పలు పట్టణాల్లోనే సినిమా షూటింగ్ జరగనుందిట. అవసరమైన సన్నివేశాల కోసం విదేశాలు వెళ్లనున్నట్లు తెలుస్తోంది. శ్రీకాంత్ బయోపిక్ కోసం ఓ సెక్షన్ ఆడియన్స్ ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. ఇలాంటి స్ఫూర్తిదాయ కమైన చిత్రాలు మరిన్ని రావాలని ప్రేక్షకులు ఆశిస్తున్నారు.

## అప్పుడు మిస్సయిన హీరో ఇప్పుడిక్కడ తేలాడు



బాలీవుడ్ లో ఖాన్ ల త్రయానికి ఉన్న గుర్తింపు స్టామినా ఎప్పుడూ చర్చల్లో అంశం. అందులోను మిస్టర్ పర్ఫెక్ట్ అమీర్ ఖాన్ కి ఉన్న రేంజు గురించి ప్రత్యేకించి చెప్పాల్సిన పని లేదు. దశాబ్దాల పాటు అగ్ర కథానాయకుడిగా నిర్మాతగా అమీర్ ఖాన్ తనకంటూ ఒక సామ్రాజ్యాన్ని విస్తరించాడు. అయితే ఈ సామ్రాజ్యంలో అతడి కుటుంబం నుంచి వారసుడు ఎవరున్నారు? అంటే ఇప్పుడు చెప్పుకోవడానికి ఎవరూ కనిపించనే లేదు. అమీర్ మొదటి భార్య కుమారుడు జునైద్ నటనలో కొనసాగుతున్నా కానీ తండ్రి స్థాయిని అందిపుచ్చుకోలేని ధైన్యం కనిపిస్తోంది. అతడు దర్శకత్వంపైనా మొగ్గు చూపుతున్నాడు.మరోవైపు మేనల్లుడు ఇమ్రాన్ ఖాన్ ని పెద్ద స్టార్ ని చేయాలని కంకణం కట్టుకున్న అమీర్ ఖాన్ తాను ఆశించినది చేయడంలో విఫలమయ్యారు. ఇమ్రాన్ హీరో అయితే అయ్యాడు కానీ అతడు కెరీర్ పరంగా రాణించలేదు. వరుస ఫ్లాపులతో అతడికి ఐడెంటిటీ కూడా మిస్ అయ్యింది. ఇంతలోనే అతడు భార్య నుంచి బ్రేకప్ వార్తలతో చర్చల్లో నిలిచాడు. తన చిన్ననాటి గాళ్ ఫ్రెండ్ అవంతికను పెళ్లాడిన ఇమ్రాన్ తనకు ఒక కుమార్తె పుట్టిన తర్వాత విడిపోయే పరిస్థితి రావడం అతడు జీర్ణించుకోలేకపోతున్నాడని ముంబై మీడియాలో కథనాలు వెలువడ్డాయి.ఇమ్రాన్ రెండేళ్లుగా తన భార్య అవంతిక మాలిక్ కి దూరంగానే ఉంటున్నాడు. ఎనిమిదేళ్ల పాటు ప్రేమించుకుని పెళ్లాడిన జంట విడివిడిగా ఉ ండడంపై బాలీవుడ్ లో పెద్ద డిబేట్ నడిచింది. వ్యక్తిగత జీవితంలో చికాకులన్నీ ఇమ్రాన్ కెరీర్ పైనా తీవ్రంగానే ప్రభావం చూపించాయని అది అమీర్ ని ఎంతో కలతకు గురి చేసిందని బాలీవుడ్ మీడియా కోడై కూసింది.యువ జంట కలతలపై సోషల్ మీడియాలో రకరకాల పుకార్ల షికారు చేశాయి. తొందర్లోనే ఈ జంట విడాకులు తీసుకోవడం గ్యారెంటీ! అని ముంబై మీడియా ప్రచారం చేసింది. ఈ ప్రచారం అమీర్- ఇమ్రాన్ అభిమానులందరికీ షాక్ నిచ్చింది. 2019 జూన్ నుండి విడివిడిగా నివసిస్తున్న ఈ జంట ఇవన్నీ పుకార్లు అని కానీ .. నిజాలు అని కానీ అస్సలు ధృవీకరించలేదు. తమపై సాగిన ప్రచారాన్ని ఖండించనూలేదు.అవంతిక కానీ.. ఇమ్రాన్ కానీ తమపై వచ్చిన రూమర్లపై ఇప్పటివరకు స్పందించనేలేదు. అవంతిక తల్లి వందన మాలిక్ ఇంతకుముందు ఒక వెబ్ సైట్ తో మాట్లాడుతున్నప్పుడు కుమార్తె విడాకులపై వస్తున్న పుకార్లను కొట్టిపారేశారు. ఎనిమిది సంవత్సరాలుగా డేటింగ్ చేసిన ఇమ్రాన్ ఖాన్ - అవంతిక మాలిక్ 2011లో వివాహం చేసుకున్నారు. వారి మొదటి సంతానం కుమార్తె ఇమారా 2014 లో జన్మించింది. ఇమ్రాన్ ఖాన్ కెరీర్ మ్యాటర్స్ చూస్తే.. జానే తు ... యా జానే నా- కిడ్నాప్- ఐ హేట్ లవ్ స్టోరీస్- దిల్లీ బెల్లీ- గోరి తేరే ప్యార్ మే చిత్రాల్లో నటించాడు. చివరిసారిగా 2015 కట్టి బట్టిలో నటించాడు. అయితే వ్యక్తిగత జీవితంలో డిస్టబెన్సెస్ అతడి కెరీర్ ని ప్రభావితం చేశాయని టాక్ కొనసాగుతోంది.వ్యక్తిగత జీవిత కల్లోలంతో సినీ ప్రపంచానికి దూరమైన ఖాన్ మేనల్లుడు ఇన్నాళ్టికి అకేషనల్ గా ఓ ఈవెంట్లో ప్రత్యక్షమయ్యాడు. ఇమ్రాన్ ఖాన్ చాలా కాలంగా లైమ్ లైట్ లో లేకపోవడంతో కెమెరాల ముందు పోజులివ్వలేదు. కానీ ఈరోజు అమీర్ ఖాన్ కుమార్తె ఇరా ఖాన్ నిశ్చితార్థంలో అతడు ప్రత్యక్షమయ్యాడు.

## హాలీవుడ్ రాయల్ లుక్ లో జక్కన్న!



దర్శకదీరుడు రాజమౌళి బ్రాండ్ ఇమేజ్ ఇప్పుడు ప్రపంచ వ్యాప్తంగా మెల్లగా వ్యాపిస్తుంది. మగధీర నుంచి ఆయన రేంజ్ ఇండియాలో మెల్లగా పెరిగింది. ఇక బాహుబలి సినిమాతో ప్రపంచం నలుమూలల ఆయన సినిమాలు ఇప్పుడు మరింత క్రేజ్ అందుకుంటున్నాయి. స్పెషల్ షోలు వేయించి మరి రాజమౌళిని ప్రత్యేకంగా అభినందిస్తున్నారు అయితే త్వరలోనే రాజమౌళి హాలీవుడ్ రెడ్ కార్పెట్ మీద నడిచిన ఆశ్చర్య పోవాల్సిన అవసరం లేదు.ఇక రీసెంట్ గా ఆయన లాస్ ఏంజిల్స్ లో జరిగిన 13వ వార్షిక గవర్నర్స్ అవార్డ్స్ ఈవెంట్లో స్పెషల్ ఎట్రాక్షన్ గా నిలిచారు. ఈ వేడుకకు అతికొద్ది మంది ఇండియన్ సినిమా సెలబ్రిటీలను మాత్రమే ఆహ్వానించగా అందులో రాజమౌళి ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. నల్ల సూట్ ధరించి కనిపించిన జక్కన్న హాలీవుడ్ జనాల దృష్టిని ఆకర్షించారు.ఈ కార్యక్రమానికి పలువురు హాలీవుడ్ నటీనటులు కూడా హాజరయ్యారు. తరువాత ఈ స్టార్ డైరెక్టర్ కుమారుడు కార్తికేయ తన సోషల్ ప్రొఫైల్ లో బ్లాక్ సూట్లో రాయల్గా కనిపించిన ఫొటోలను కూడా పోస్ట్ చేశాడు. ప్రస్తుతం ఆ పిక్స్ సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. ఇక రాజమౌళి తన తదుపరి సినిమాను సూపర్ స్టార్ మహేష్ బాబుతో చేయబోతున్న విషయం తెలిసిందే.ఆ సినిమా హాలీవుడ్ రేంజ్ లోనే ఉండబోతున్నట్లు క్లారిటీ వచ్చేసింది. ప్రస్తుతం కథ చర్చలు కొనసాగుతున్నాయని పూర్తిస్థాయిలో కథను సిద్ధం చేసేందుకు తన టీం తో కలిసే పని చేస్తున్నట్టుగా రాజమౌళి వివరణ ఇచ్చారు. దాదాపు మెయిన్ స్టోరీ లైక్ అయితే పూర్తయింది కానీ పూర్తిస్థాయిలో బౌండెడ్ స్క్రిప్ట్ సిద్ధం కావాల్సి ఉంది. ఇక ఆ పనులను వీలైనంత త్వరగా పూర్తిచేసి వచ్చే ఏడాది సమ్మర్లో ఈ సినిమాను లాంచ్ చేయాలని అనుకుంటున్నారు. ఇక ప్రస్తుతం మహేష్ బాబు తన 28వ సినిమాతో బిజీగా ఉన్న విషయం తెలిసిందే. త్రివిక్రమ్ దర్శకత్వంలో తెరపైకి రాబోతున్న ఆ సినిమా 2023 సమ్మర్లో ప్రేక్షకుల ముందుకు రానుంది.

## వీరమల్లు మొఘలుల కథా?



పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ కథానాయకుడిగా క్రిష్ దర్శకత్వంలో భారీ వ్యయంతో 'హరిహర వీరమల్లు' తెరకెక్కుతోన్నసంగతి తెలిసిందే. సోషియా ఫాంటసీ చిత్రంగా ప్రేక్షకుల ముందుకు రానుంది. ఒకపక్క పీకే రాజకీయ పర్యటనలు కొనసాగిస్తునే సినమా షూటింగ్ లోనూ జాయిన్ అవుతున్నారు. ప్రస్తుతం రామోజీ ఫిలిం సిటీలోచిత్రీకరణ శర వేగంగా సాగుతోంది.శుక్రవారం పవన్ కళ్యాణ్ పై ఫైట్ మాస్టర్ విజయ్ ఆధ్వర్యంలో పోరాట సన్నివేశాలు చిత్రీకరించారు. పీకే డేట్లు ఇచ్చిన సమయంలో మాత్రం షూటిగ్ చకచకా కానిచ్చేస్తున్నారుట. ఆయన బిజీ షెడ్యూల్ ని దృష్టిలో పెట్టుకుని క్రిష్ పక్కా ప్లానింగ్ తో షూటింగ్ నిర్వహిస్తున్నారు. వేసవి టార్గెట్ గా సినిమాని ప్రేక్షకుల ముందుకు తీసుకురావాలన్నది మేకర్స్ ప్లాన్ గా తెలుస్తోంది. ఎట్టి పరిస్థతుల్లో జనవరి కల్లా షూటింగ్ పూర్తిచేయాలని టీమ్ భావిస్తోందిట.ఈ నేపథ్యంలో తాజాగా సినిమాకి సంబంధించిన ఇంట్రెస్టింగ్ అప్ డేట్ ఒకటి బయటకు వస్తుంది. ఇది మోఘల్ సామ్రాజ్యానికి సంబంధించిన కథ అని సమాచారం. ఆ చారిత్రక నేపథ్యంతో కూడిన ఓ భాగం కథని తీసుకుని సినిమాకు అనుగుణంగా డ్రెమటైజ్ చేసినట్లు సమాచారం. మెఘల సామ్రాజ్యంలో బలమైన రాజులుగా పాలించిన ఓ రాజు కథని తీసుకున్నట్లు తెలుస్తోంది.ఆ సామ్రాజ్యంలో చాలా మంది రాజులు పాలించారు. బాలీవుడ్ నటుడు బాబి డియోల్ ఔరంగ జేబు పాత్రలో నటిస్తున్నట్లు ప్రచారం సాగుతోంది. ఆ బేస్ని ఆధారంగా చేసుకుంటే? ఔరంగ జేబు ముందు కాలం ముగింపు నుంచి అతని ప్రస్థానం ముగిసే వరకూ మూల కథని తీసుకునే అవకాశం ఉ ంది. అలా కాకుండా స్టార్ రైటర్ విజయేంద్ర ప్రసాద్ లా డ్రెమటైజ్ చేస్తే కథ స్వరూపాన్ని అంచనా వేయడం కష్టం అవుతుంది.గతంలో క్రిష్ 'గౌతమీపుత్ర శాతకర్ణి' తెరకెక్కించిన సంగతి తెలిసిందే. అందులో కేవలం గౌతమీ పుత్ర విజయాల వరకూ తీసుకుని మూడు గంటల సినిమాని చూపించారు.

## సత్యదేవ్ కోసం జెనీఫర్ పిచినెటో వచ్చేసింది!




విభిన్నమైన సినిమాలతో వెర్సటైల్ హీరోగా క్యారెక్టర్ ఆర్టిస్ట్ గా విలన్గా తనదైన మార్కు సినిమాలతో ప్రేక్షకులని విశేషంగా ఆకట్టుకుంటూ కెరీర్ లో దూసుకుపోతున్న హీరో సత్యదేవ్. గాడ్సే తరువాత మూడు క్రేజీ సినిమాల్లో నటిస్తూ బిజీగా వున్నాడు. మిల్కీ బ్యూటీ తమన్నాతో గుర్తుందా సీతాకాలం స్టార్ డైరెక్టర్ కొరటాల శివ సమర్పణలో రూపొందుతున్న కృష్ణమ్మ ఫుల్ బాటిల్ లో నటిస్తున్నాడు. ఈ మూడు సినిమాలు త్వరలో రిలీజ్ కి రెడీ కాబోతున్నాయి.ఇదిలా వుంటే కన్నడ నటుడు పుష్పలో జాలిరెడ్డిగా నటించిన డాలీ ధనంజయతో కలిసి సత్యదేవ్ ఓ భారీ సినిమా చేస్తున్నాడు. ఓల్డ్ టౌన్ పిక్చర్స్ బ్యానర్ లో ప్రొడక్షన్ నం.1 గా ఈ మూవీని రూపొందిస్తున్నారు. ఈ మూవీకి ఈశ్వర్ కార్తీక్ దర్శకత్వం వహిస్తున్నాడు. రీసెంట్ గా మొదలైన ఈ మూవీ షూటింగ్ ప్రస్తుతం శరవేగంగా జరుపుకుంటోంది. హీరో సత్యదేవ్ డాలీ ధనంజయ లకు ఇది 26వ సినిమా. ఈ మూవీని బాల సుందరం దినేష్ సుందరం నిర్మిస్తున్నారు.క్రిమినల్ యాక్షన్ క్రైమ్ డ్రామాగా ఈ మూవీని తెరకెక్కిస్తున్నారు. ఇందులో సత్యదేవ్ డాలీ ధనంజయ హీరోలుగా నటిస్తున్నారు. ఈ ఇద్దరికి జోడీగా ఇద్దరు హీరోయిన్ లని ఫైనల్ చేశారు. అయితే ముందు తమిళ నటి ప్రియా భవానీ శంకర్ ని ఫైనల్ చేయగా.. తాజాగా మరో హీరోయిన్ ని ఎంపిక చేశారు. మరో హీరోయిన్ పాత్రలో జెనీఫర్ పిచినెటో ని ఎంపిక చేశారు.ఈ విషయాన్ని శనివారం చిత్ర బృందం అధికారికంగా ప్రకటించింది. ఈ బ్రెజిల్ సుందరి ఇప్పటికే పలు తెలుగు వెబ్ సిరీస్ లలో నటించింది. తిరువీర్ తో కలిసి ఆహా ఓటీటీ కోసం సిన్ అనే పేరుతో రూపొందిన వెబ్ డ్రామాలో నటించింది.


స్నేహ మ్యూచువల్లీ ఎయిడెడ్ కో-ఆపరేటివ్ సొసైటి లిమిటెడ్

PAY BACK TO SOCIETY SNEHA CLUB — SNEHA MACS

గత 20 సం॥లు గా సమాజ మార్పుకోసం కంపెనీకి వచ్చే లాభాలను పేదప్రజల కనీస అవసరాల కోసం ఖర్చు చేస్తూ సోషల్ ఇంజనీరింగ్ చేస్తున్నాం.

SCHEDULE OF INTEREST RATES ON FIXED & R.D. ACCOUNTS

| Term | General | Senior Citizens |
| --- | --- | --- |
| 180 Days - 1 Year | 7% | 7.5% |
| 1 Year - 2 Years | 8% | 8.5% |
| 2 Years - 3 Years | 9% | 9.5% |
| 3 Years - 5 Years | 10% | 10.5% |
| Above 5 Years | 11% | 11.5% |
| Savings Bank A/c | 5% | 5% |
| Recurring Deposit | 6% | 6.5% |

J.B. RAJU, IIS, vrs Ambassador
Dr. B.M. Vinod Kumar IFS Retd
Nerella Koteswara Rao DGM vrs BSNL
Dr. Guduri Seethamaha Lakshmi
M. Padma Sarma D.E. vrs BSNL
G. Kenny Bob
Dr. N. Venkateswarlu Principal Retd, Govt. Dental College
P.M. Raju. Chief Engineer, Retd
A. Punna Rao Chief Manager, Retd, Canara Bank
Arepally Rajendar DGM vrs, NTPC
S. Rama Krishna

Chairman : Dr. K. Siva Bhagya Rao, IRS vrs

CONTACT :
Hyderabad 76600 27682, 7842106355
Visakhapatnam 0891-2791205, 9246663046, 7660027696, 7660027664
Vijayawada 76600 27670, 900062111
Tirupathi 94400 77239
Bapatla 94403 20562
Ponnur 99089 91763
Cherukupalli 79958 56068
Karlapalem 76600 27676

H.No. 6-29/3/12, 3rd Floor, Daulat Plaza, Lakdikapul, Hyderabad - 500 004
E-mail : snehamacsltd@gmail.com


Printed, Published & Owned by : Sajja Dhananjaya Sarath, Printed at : Apsara Printing Works, 3-2-814, Near Manjeera Lodge, Chappal Bazar, Hyderabad - 27, Published at : 6-2-29/3/13, 3rd Floor (Part 'A'), Doulat Plaza, Lakdikapul, Khairatabad Main Road, Hyderabad - 4. Editor : Sajja Dhananjaya Sarath, RNI: TELTEL / 2017 / 73383, email:editor.prajapalana@gmail.com,prajapalana2017@gmail.com Phone:040-23233989